

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

# కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శనివారం 25 అక్టోబర్ 2025 13 పేజీలు

సూర్య www.suryaa.com 19వ వసంతంలోకి


### డ్రగ్స్ రహిత
# సమాజ నిర్మాణానికి సహకరించాలి
### - పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం అన్నారు. నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాల్లో భాగంగా మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో కళాశాల, పాఠశాల విద్యార్థులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు భారీ సంఖ్యలో హాజరై కలెక్టరేట్ నుండి తెలంగాణ చౌక్ మీదుగా పోలీస్ పరేడ్ గ్రౌండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్ ఈ ర్యాలీలో పాల్గొన్నారు. డ్రగ్స్ నిర్మూలనకు కృషి చేస్తామని అందరూ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పోలీస్ కమిషనరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో







రంగోలి, వాల్ పెయింటింగ్, స్లోగన్ రైటింగ్, డ్రాయింగ్ పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాలు దేశవ్యాప్తంగా జరుగుతున్నాయని, ఇందులో భాగంగా జిల్లాలో వినూత్న రీతిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. యువత, విద్యార్థులు, మహిళలు పెద్ద ఎత్తున ఈ అవగాహన కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారని తెలిపారు. వివిధ రకాల ఒత్తిళ్ల కారణంగా అనేకమంది డ్రగ్స్ కు బానిసలవుతున్నారని అన్నారు. మత్తు పదార్థం మానసికంగా, శారీరకంగా తీవ్ర నష్టం (మిగతా 2లో)

### అకాల వర్షాలతో
# అన్నదాతకు తీరని నష్టం
### - ముంచుకొస్తున్న కారు మబ్బులు...... రైతుల గుండెల్లో గుబులు
### - ఆవేదనలో రైతన్న

**సూర్య గంగాధర**

అరుగాలం కష్టపడి పంటలు పండిస్తే తీరా పంటలు చేతి కొచ్చే సమయంలో అన్నాదాత వరణుడి అగ్రహానికి గురికావలసి వస్తుంది. పంటలు కోత మొదలు మార్కెట్లో అమ్ముకునే వరకు కునుకు తీయకుండా అన్నదాత ఇబ్బందులు పడుతున్నసంఘటనలు ఎదురవుతున్నాయి... కొనుగోలు జాప్యం.. ఇందుకు మరో కారణంతో రైతులు కష్టాలను,నష్టాలను ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఎదురవుతున్నాయి.. వివిధ రకాల తెగుళ్లు నివారించడానికి అధిక పెట్టుబడులు పెట్టి నష్టాలు చవిచూస్తూ... ఆరుగాలం కష్టపడి పండించిన పంటను మార్కెట్లో



అమ్ముకుందామంటే అడుగడుగున కష్టాలను ఎదురవుతున్నాయి. వరి కోతల మొదలై 10 రోజులు అవుతుంది. సమీప మార్కెట్ యార్డుల ధాన్యాన్ని కుప్పలుగా పోస్తున్నారు. ఈ క్రమంలోనే ధాన్యాన్ని తేమశాతం తగ్గించడం కోసం ఆరబెట్టడంలో నిమగ్నమై ఉండడం అదే క్రమంలో



వరుణుని ఆగ్రహానికి గురి కావడం తప్పదేమోనని రైతులు ఆవేదన చెందుతున్నారు. మరికొన్ని చోట్ల వర్షం పడి దాన్యం తడిచే పరిస్థితులు చోటు చేసుకుంటున్నాయి. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి ప్రారంభిస్తున్న తరుణంలో జాప్యం, (మిగతా 2లో)

### కొనుగోలు కేంద్రాల్లోనే
# ధాన్యం విక్రయించాలి
### - రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్
### - వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి



**సూర్య ధర్మారం**

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి అని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మారం మండలం మల్లాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రైతులు కష్టపడి పండించిన వడ్లను ఎలాంటి కటింగ్ లేకుండా కొనుగోలు (మిగతా 2లో)

# ధాన్యం కొనుగోళ్లు ఎప్పటికప్పుడు చేయాలి
### - వర్షాల నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలి
### - రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలి
### - ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్

2లో

**సూర్య తంగళ్లపల్లి**



### ఇదీ... రాయికల్
# "మార్కెట్ యార్డు"..!
### - పిచ్చి మొక్కలు,చెత్త కుప్పలు
### - కనీస వసతులు లేవు.. పట్టించుకునే నాథుడు లేడు
### - ఆర్భాటంగా ప్రారంభించారు..కానీ వసతులు మరిచారు
### - చైర్మన్,కార్యదర్శి కుర్చీ ఖాళీ..రైతుల బాధలు తీర్చేవారేరీ

**సూర్య రాయికల్**

అన్నదాతకు అడుఅడుగనా అవస్థలే,పంట పండేదాక ఎండనక,వాననక..పగలనక రేయనక ఆరు గాలం కష్టించి పంట పండిస్తే, దానిని అమ్మాలంటే అరిగోస తప్పడం లేదు. అన్నదాతలకు అండగా ఉండేందుకు దళారి వ్యవస్థను రూపుమాపి, ప్రభుత్వం రైతులకు మద్దతు ధర (మిగతా 2లో)





# డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలి

(మొదటి పేజీ తరువాయి)

చేస్తుందని తెలిపారు. సమస్యను పరిష్కరించుకు నేందుకు, ఒత్తిళ్లను అధిగమించేందుకు అనేక మార్గాలు ఉన్నాయని అన్నారు. స్నేహితులతో మాట్లాడడం, పుస్తకాలు చదవడం సామాజిక సేవ వంటి వాటితో మానసిక ఒత్తిడిని అధిగమించవచ్చని తెలిపారు.మత్తు పదార్థాల నివారణకు జిల్లాలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం విధులు నిర్వహిస్తోందని తెలిపారు. ప్రజా రక్షణ కోసం పోలీసు వ్యవస్థ నిరంతరం పనిచేస్తుందని అన్నారు. డ్రగ్స్ నిర్మూలనకు జిల్లాలో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. డ్రగ్ సంబంధిత సమాచారం నిర్భయంగా పోలీసులకు తెలియజేయాలని సూచించారు.సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజం కోసం స్వచ్ఛంద సంస్థలు, అధికారులు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. కరీంనగర్ జిల్లాలో ఉన్నతాధికారులు మత్తు పదార్థాల అనర్థాల గురించి విస్తృతంగా ప్రచారం చేస్తూ అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. విద్యార్థులపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పర్యవేక్షణ చాలా ముఖ్యమని అన్నారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం యువత, విద్యార్థులపై తీవ్ర ప్రభావం చూపుతుందని, వారి భవిష్యత్తును అంధకారంలోకి నెట్టుతుందని అన్నారు. విద్యార్థులు, యువత ఒత్తిడిని అధిగమించేందుకు స్నేహితులు, తల్లిదండ్రులతో మాట్లాడటం, పుస్తకాలు చదవడం క్రీడలు, ఆటలు ఆడడం వంటివి అలవర్చుకోవాలని అన్నారు. మత్తు పదార్థాల నివారణకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటున్నదని అన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థులు మత్తు పదార్థాల నివారణ పై చేసిన నృత్య రూపకం ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, భీమ్ రావ్, డి ఐ ఓ బి గంగాధర్, సిడిపిఓ సబిత, ఎన్ఎంబీపీ కమిటీ సభ్యులు పెండ్యాల కేశవరెడ్డి పాల్గొన్నారు.

# ఇదీ... రాయికల్ "మార్కెట్ యార్డు"..!

(మొదటి పేజీ తరువాయి)

కల్పించేందుకు మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తే,బాధ్యత వహించాల్సిన అధికారులు,విధులను గాలికొదిలేసి నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తించడం తో అన్నదాతలకు అష్టకష్టాలు తప్పడం లేదు..ఇదీ రాయికల్ మార్కెట్ యార్డు లో నెలకొన్న దుస్థితి.

రాయికల్ మున్సిపల్ పట్టణం లో "మార్కెట్ యార్డు" 32 గ్రామాలకు ధాన్య విక్రయ కేంద్రం.కాగా వేలాది రైతులకు పంట విక్రయ కేంద్రం గా,మద్దతు ధర కల్పించే వారధి గా ఉంది.కానీ దీనిలో కనీస వసతులు కరువయ్యి,రైతులను కంట తడి పెట్టిస్తుంది.

**- పిచ్చి మొక్కలు..చెత్త కుప్పలు**

రాయికల్ మార్కెట్ యార్డు రైతులకు ధాన్య విక్రయ కేంద్రం అయినప్పటికీ,అధికారుల అలసత్వంకు అద్దం పడుతూ పిచ్చి మొక్కలు,చెత్త కుప్పలతో నిండి రైతులకు ధాన్యం పోయాలంటే ఇబ్బందిగా మారింది.కనీస వసతులు కల్పించడంలో సంబంధిత అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మార్కెట్ యార్డు స్థలము చదును చేయకుండా వదిలివేయడంతో ధాన్యం పోయాలంటే అష్టకష్టాలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.యార్డు స్థలం గుంతలతో,పిచ్చి మొక్కలు,చెత్త కుప్పలతో నిండి ఉండడం టార్పలిన్ లు లేకపోవడంతో ధాన్యం నేల పాలవుతున్నదని,వర్షం పడడం తో ధాన్యం విత్తనాలు చెడిపోతున్నాయని, రంగు మారుతున్నాయని రైతులు ఆందోళనకు గురవుతున్నారు.

**- చైర్మన్,కార్యదర్శి కుర్చీ ఖాళీ..**
**రైతుల బాధలు తీర్చేవారేరీ.**

జగిత్యాల జిల్లాలో నే అతి పెద్ద మండలం రాయికల్ అయినప్పటికీ,ప్రభుత్వానికి రైతులకు వారధి గా ఉండాల్సిన మార్కెట్ యార్డు ను పర్యవేక్షించే అధికారులు,పాలక వర్గం,చైర్మన్ లేకపోవడం తో రైతులకు అవస్థలు తప్పడం లేదు.మార్కెట్ కమిటీ పాలక వర్గం ముగిసిపోయి దాదాపు రెండేళ్ళు గడుస్తున్న,నేటికి నూతన పాలక వర్గం,చైర్మన్ లేరు.దీనికి తోడు కార్యాలయ అధికారి కార్యదర్శి లేకపోవడంతో మార్కెట్ యార్డు అస్తవ్యస్తంగా మారింది.ప్రభుత్వం మొక్కజొన్న రైతులకు మద్దతు ధర కల్పించేందుకు మార్కెట్ యార్డులో కొనుగోలు కేంద్రంను ప్రారంభించారు.కానీ రైతులకు సరిపడ స్థలం చదును చేయడం, టార్పలిన్ లు సమకూర్చడం లో పర్యవేక్షణ పాలక వర్గం చైర్మన్,కార్యదర్శి లేకపోవడంతో రైతులకు పాట్లు తప్పడం లేదని వాపోతున్నారు.ఇప్పటికైనా జిల్లా సంబంధిత అధికారులు స్పందించి రైతులకు ఇబ్బంది కలుగకుండా స్థలం చదును చేయాలని,పిచ్చి మొక్కలు,చెత్త కుప్పలు తొలగించాలని మార్కెట్ యార్డు కు పాలక వర్గం చైర్మన్,కార్యాలయ శాశ్వత కార్యదర్శిని నియమించాలని మండల రైతులు కోరుతున్నారు.

**అధికారుల నిర్లక్ష్యంతో రైతులకు ఇబ్బందులు**

**- తురగ శ్రీధర్ రెడ్డి(బి.ఆర్.ఎస్.మండల కో ఆర్డినేటర్)**

కొనుగోలు కేంద్రం ప్రారంభించినప్పటికీ మార్కెట్ యార్డ్ లోని రైతులు ధాన్యం నిలువచేసే ప్రాంతంలో చదును చేయకపోవడంతో,ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలతో టార్పాలిన్ కవర్ చినిగి ధాన్యం నేల పాలవుతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు.మార్కెట్ కమిటీ చైర్మన్,కార్యదర్శి కనీసం మార్కెట్ యార్డ్ ప్రాంతం పిచ్చి మొక్కలు తొలగించి చదును చేయకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనం.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**సూర్య, చందుర్తి**

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా చందుర్తి ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో చందుర్తి పోలీస్ శాఖ ప్రభుత్వ పాఠశాలలో6నుండి 10వ తరగతి చదివే విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సంస్మరణవారోత్సవాల్లో భాగంగా ఈ వారాంతము ప్రతిరోజు రోజుకో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని దానిలో భాగంగా మాదకద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థుల పాత్ర పోలీసుల శాంతిభద్రతల చర్యలు అనే అంశంపై వ్యాసరచన నిర్వహించినట్లు ఆయన తెలిపారు. మండలంలోని నర్సింగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎస్సై రమేష్ సందర్శించి విద్యార్థులు రాసిన వ్యాసరచన అంశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## వ్యక్తిపై కేసు నమోదు

**సూర్య, రుద్రంగి**



పోలీస్ విధులకు ఆటంకం కలిగించిన మైనర్ వ్యక్తిపై శుక్రవారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. ఎస్ఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం రుద్రంగి మండలం సర్పంచ్ తాండ గ్రామంలో మంగళవారం రాత్రి అధిక శబ్దాలు పెట్టి ప్రజలను ఇబ్బంది పెట్టే విధంగా డీజే నడుపుతూ శబ్ద కాలుష్యం చేస్తున్నారని డయల్ 100కి కాల్ చేయగా రుద్రంగి పోలీస్లు సర్పంచండాకి వెళ్లి అట్టి డీజే నడిపిస్తున్న వ్యక్తులను డీజే ఆపమని తెలుపగా గ్రామానికి చెందిన మైనర్ వ్యక్తి పోలీస్ విధులకు ఆటంకం కలిగించడం జరిగిందన్నారు. పోలీస్ విధులకు ఆటంకం కలిగించే విధంగా వ్యవహరించడంతో అతనిపై కేసు నమోదు చేసి శుక్రవారం రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు.

## ఏజిఎం కు సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఓపెన్ కాస్ట్ ల ఏజిఎం బండి శంకర్ రావును ఆర్జీ–2 జిఎం బండి వెంకటయ్య ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్టేటు జీఎం ఏం.రాముడు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సంతోష్, ప్రాజెక్ట్ ఇంజనీర్ రాజాజీ, తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో అన్నదాతకు తీరని నష్టం

(మొదటి పేజీ తరువాయి)

అదేవిధంగా తూకం వేయడంలో జాప్యం చేయడంతో ధాన్యం మొత్తము తడిసిసే పరిస్థితి నెలకొన్న ఉన్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. మరో వైపు పంట కోతకు వచ్చే దశలో వర్షాలు పడితే మొదటికే మోసం వచ్చే పరిస్థితి నెలకొంటున్నాయి. రైతులను రెండు విధాలుగా ఆలోచిస్తే పంట కోయడంలో ఆలస్యం చేస్తే నష్టం, పంట కోసిన దాన్యం మార్కెట్లో పోసి అమ్ముకోకపోవడం మరో నష్టానికి తావిస్తుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. వేసవికాలం కావడంతో వరి కోతకు రావడం, అలాగే మార్కెట్ యార్డులో ధాన్యం కుప్పలు, తెప్పలుగా పేరుకుపోవడం దిక్కు తోచని స్థితిలో బిక్కుబిక్కుమంటూ రైతులు తల పట్టుకుంటున్నారు. మార్కెట్ యార్డులోనికి వచ్చిన ధాన్యాన్ని వెంటనే తూకం వేస్తే రైతులకు కాస్త ఉపశమనం కలిగిస్తుందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం అధికారులు ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని మార్కెట్ యార్డులో ధాన్యం పేరుకుపోకుండా చూసి వెంట వెంటనే ధాన్యాన్ని తూకం వేస్తూ మిల్లులకు తరలించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## ధాన్యం కొనుగోళ్లు ఎప్పటికప్పుడు చేయాలి

**సూర్య, తంగళ్లపల్లి**

తంగళ్లపల్లి మండలంలోని మల్లాపూర్ లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్ శుక్రవారం తనిఖీ చేశారు. కేంద్రంలో ధాన్యం కుప్పలు పరిశీలించారు.ఇప్పటి దాకా ఎన్ని క్వింటాళ్ల ధాన్యం వచ్చింది? ఎంత కొనుగోలు చేశారో ఆరా తీశారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో 17 తేమ శాతం ఉన్న ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కొనుగోలు చేయాలని,ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు రూ.2389,సాధారణ రకానికి రూ.2369 గా నిర్ణయించిందని తెలిపారు. వర్షాల నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలని, టార్పాలిన్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. గన్ని సంచులు,ఇతర సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి,డీసీఎస్ఓ చంద్ర ప్రకాశ్,తహసీల్దార్ జయంత్, ఏపీఎంలు సిబ్బంది ఉన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

(మొదటి పేజీ తరువాయి)

చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వడ్ల కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు.పెద్దపల్లి జిల్లా కలెక్టర్, సివిల్ సప్లయ్ అధికారులు ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు.అలాగే సన్న వడ్ల కొనుగోలు కూడా జరుగుతుందని, రైతులకు ప్రభుత్వం బోనస్ అందజేస్తుందని పేర్కొన్నారు.రైతులు మిల్లర్లతో మాట్లాడుకోవాలని ఎవరు చెప్పినా అది తగదు. మిల్లర్లతో మాట్లాడే బాధ్యత అధికారులదే. రైతుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం అండగా ఉంటుంది,అని మంత్రి స్పష్టం చేశారు.వడ్ల కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా మీ అన్నగా నాదే బాధ్యత, అని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.ఈ కార్యక్రమంలో పత్తిపాక సింగల్ విండో చైర్మన్ నోముల వెంకట్ రెడ్డి. మార్కెట్ కమిటీ చైర్మన్ రూపులనాయక్. బద్దం రవీందర్ రెడ్డి. బద్దం నర్సిహా రెడ్డి ఆకులరాజేందర్. కార్యకర్తలు. రైతులు పాల్గొన్నారు.

## అంగన్ వాడి కేంద్రంలో మహిళా ఆరోగ్య అవగాహన కార్యక్రమం

**సూర్య, శంకరపట్నం**

శంకరపట్నం మండలంలోని ఆర్కండ్ల అంగన్ వాడి కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ అరుణ ఆధ్వర్యంలో శుక్రవారం మహిళా ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ సురేష్ ముఖ్య అతిథిగా హాజరై, మహిళలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించి, ఆరోగ్య మహిళా కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించుకోవాలని సూచించారు. సూపర్ వైజర్ అరుణ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు అనుబంధ పోషకాహారం తప్పనిసరిగా తీసుకోవాలని, ఆహారంలో చక్కెర, నూనె వినియోగాన్ని తగ్గించుకోవాలని సూచించారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్ సుమలత, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, తల్లులు, చిన్నపిల్లలు పాల్గొన్నారు.





నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

శనివారం 25 అక్టోబర్ 2025



# రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్లు

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

## - ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నూతన వస్త్రాల అందజేత

**సూర్య,వేములవాడ**

వేములవాడ రూరల్ మండలం పోచెట్టిపల్లి అర్బన్ మండలం గుర్రవానిపల్లె గ్రామంలో శుక్రవారం ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశంకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజలకు ఇల్లు ఉండాలని సంకల్పంతో ముందుకు సాగుతున్నారని అన్నారు. రాష్ట్రంలో రాజకీయాలకు పార్టీలకు అతీతంగా పేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్లు మంజూరు చేశామని, వేములవాడ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు.ఇళ్లు లేని వారికి గూడు కల్పించడం కోసం ప్రభుత్వం 5 లక్షల రూపాయల నిధులు మంజూరు చేస్తుందని, దేశ వ్యాప్తంగా ఇంటి నిర్మాణానికి 5 లక్షల ఏ రాష్ట్రంలో కూడా ఇవ్వడం లేదన్నారు. కేవలం ఒక్క



తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే ఇస్తున్నామని, పేదల స్వంత ఇంటి కల ప్రజా ప్రభుత్వంలో నెరవేరుతుందని తెలిపారు.గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిస్తానని మోసం చేసిందని, పట్టణంలో, గ్రామాల్లో పండగ వాతావరణంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయని, ఇప్పటికే కొందరికి బేస్మెంట్ లెవెల్ పూర్తయి, కొందరికి స్లాబ్ దశలో ఉండి తమ తమ ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం నిధులు జమ చేయడం జరుగుతుందన్నారు. నిస్సహాయులకు సహాయాన్ని అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు.లబ్ధిదారులు మాటలు చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉందని, గతంలో పూరి గుడిసెల్లో రేకుల షెడ్లల్లో నివసించే వారమని ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ రాజ్యంలో ఇల్లు మంజూరు అయ్యిందని సంతోషంగా చెప్పున్నారన్నారు.పేదలకు నాడు ఇందిరమ్మ ఇళ్లే నేడు కూడా మళ్లీ ఇందిరమ్మ ఇళ్లే అన్నారు. ఆనాడు ఇందిరమ్మ పేద ప్రజల కోసం ఆలోచించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టారని, ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందన్నారు. నూతన రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్ళు, సన్నబియ్యం, 200 యూనిట్ల ఉచిత కరెంట్ ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, తెలంగాణ దేశానికి ఒక రోల్ మోడల్ గా నిలుస్తుందని ఆకాంక్షించారు.



# రైతులను రారాజులుగా చూడాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

## - రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు - రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చెలకల తిరుపతి

**సూర్య, చందుర్తి**

చందుర్తి ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల కేంద్రంతో పాటు మండలం లోని మల్యాల, లింగంపేటలలోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చలకల తిరుపతి శుక్రవారం రోజున ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సహకారంతో ముందస్తు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసుకోవడం జరిగింది అని రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని దళా



రుల నమ్మి మోసపోవద్దని రైతులు మద్దతు ధర పొందాలంటే ప్రభుత్వంచే నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని విక్రయించాలని ఈ సందర్భంగా అన్నారు . మహిళలను కోటీశ్వరులుగా చూడాలన్న ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను మహిళలకు కేటాయించడం జరిగిందని ఈ సందర్భంగా అన్నారు. రైతుల సలహాలు తీసుకొని కొనుగోలు కేంద్రాలు నిర్వహిస్తూ రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని మార్కెట్ కమిటీ డైరెక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో రుద్రంగి మార్కెట్ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి, డైరెక్టర్లు మర్రి కృష్ణ, ఇందూరి మధు, కత్తి శంకర్, నాయకులు గొట్టే ప్రభాకర్, పులి సత్యం, దారం చంద్రం, అధికారులు ఐకెపి ఎ పి యం పవన్ కుమార్. హమాలీ సంఘ నాయకులు రైతులు ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంఘం సభ్యత్వ నమోదు

## - బుక్కులు పంపిణీ

**సూర్య, బోయిన్పల్లి**



మండలం మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కూరగాయల మల్లేష్‌లను మండల కాపు సంఘం ఆధ్వర్యంలో శాలువతో సన్మానించారు. సంఘం సభ్యత్వ నమోదు బుక్కులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాములు, ప్రధాన కార్యదర్శి అమిరిశెట్టి భూమిరెడ్డి, కార్యదర్శి చిందం రమేష్, రాధ అంజయ్య వివిధ గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు బుర్ర రాజు, నంది సత్తయ్య, మాశెట్టి జనార్ధన్,సుధాకర్, చేపూరి మహిపాల్,ఐలాపురం వెంకటరమణ, బొడ్డ రమేష్, చిచ్చుల భూమయ్య, పొన్నం రాంబాబు కులబంధువులు పాల్గొన్నారు.


# కేడీసీసీబిలో సౌభాగ్య పథకం ద్వారా అధిక వడ్డీ

## - ఇల్లంతకుంట బ్రాంచ్ మేనేజర్ దండు ప్రవీణ్ కుమార్

## - సీనియర్ సిటిజన్స్,మహిళలకు ప్రయోజనం

## - కరపత్రాలతో గ్రామాల్లో ప్రచారం

**సూర్య, ఇల్లంతకుంట**



కేడీసీసీ బ్యాంకులో సౌభాగ్య పథకం ద్వారా అందిస్తున్న 'సౌభాగ్య'ఫిక్స్ డ్' డిపాజిట్ పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు.శుక్రవారం మండల కేంద్రంతో పాటు, పలు గ్రామాల్లో ఇంటింటా కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ సిబ్బందితో కలిసి కరపత్రాలతో సౌభాగ్య ఫిక్స్ డ్ డిపాజిట్ పథకంపై ప్రచారం నిర్వహించారు. ఇతర బ్యాంకుల కంటే కేడీసీసీ బ్యాంక్ 333 రోజుల కాల పరిమితికి సౌభాగ్య పథకంలో సాధారణ ప్రజలకు సుమారు 8 శాతం, సీనియర్ సిటిజన్స్,మహిళలకు సుమారు 8.5 శాతం వడ్డీ అందజేస్తుందని మేనేజర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. వివరాలకు మండల కేంద్రంలోని కేడీసీసీ బ్యాంక్ కార్యాలయంలో సంప్రదించాలని మేనేజర్ కోరారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది, ప్యాక్స్ డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

# భీమేశ్వరాలయంలో కార్తీక శోభ

**సూర్య,వేములవాడ**



కార్తీక మాసం సందర్భంగా వేములవాడ భీమేశ్వరాలయంలో భక్తుల రద్దీ నెలకొంది. ఈ పవిత్ర మాసం విశిష్టతను దృష్టిలో ఉంచుకుని భక్తులు పెద్ద సంఖ్యలో స్వామి వారిని దర్శించుకున్నారు. అభిషేకాలు, ప్రత్యేక పూజలు, అన్ని రకాల ఆర్జిత సేవలు ఘనంగా నిర్వహించారు. అనేక మంది భక్తులు కోడె మొక్కులను స్వామివారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. శ్రీ భీమేశ్వర ఆలయంలో కోడె మొక్కులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఆలయ అధికారులు భారీ భక్త జనసమూహానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాగునీరు, ఇతర భద్రతా ఏర్పాట్లు చేశారు.

# జూపల్లి వ్యాఖ్యలపై నిరసన

**సూర్య, సిరిసిల్ల టౌన్**



మంత్రి జూపల్లి కృష్ణారావు కేసీఆర్, కేటీఆర్‌లపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని చేనేత చౌక్ వద్ద బీఆర్ఎస్ కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్ మాట్లాడుతూ జూపల్లి క్రిష్ణ రావు కేసీఆర్,కేటీఆర్‌లపై మాట్లాడే అర్హత లేదని అన్నారు.తెలంగాణ రాష్ట్రం సాధనలో కేసీఆర్ ప్రాణాలు పణంగా పెట్టి పోరాడారని, కేటీఆర్ రాష్ట్రానికి,దేశానికి ఐటీ రంగంలో గుర్తింపు తెచ్చిన మహానాయకులని పేర్కొన్నారు.ఇలాంటి నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని అన్నారు. జూపల్లి కృష్ణా రావు వెంటనే తమ వ్యాఖ్యలను ఉపసంహరించుకొని కేసీఆర్, కేటీఆర్‌లకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.లేనియెడల కార్యకర్తలు తీవ్ర ఆందోళనకు దిగుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు మట్టే శ్రీనివాస్,ముందం అనిల్ గౌడ్, ఆడిచర్ల సాయి,అరికె వినయ్ కుమార్, సంపత్, హర్షిత్ గౌడ్,ఎండి అజ్జు,నరేష్,రాము తదితరులు పాల్గొన్నారు.

# వాణినికేతన్ హై స్కూల్ విద్యార్థినీలను అభినందించిన ఎస్సై అశోక్

**సూర్య, ఇల్లంతకుంట**



పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా పోలీసుల ఆధ్వర్యంలో వాణినికేతన్ హై స్కూల్‌లో విద్యార్థులకు గురువారం నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎస్సై సిరిసిల్ల అశోక్ శుక్రవారం అభినందించారు.పోలీస్ స్టేషన్‌లో ఎస్సై విద్యార్థినీలకు డిక్షనరీ లను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,పోలీస్ కానిస్టేబుల్స్, విద్యార్థినిలు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**సూర్య, ఎల్లారెడ్డిపేట**



ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామా శివారులో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గంభీరావుపేట మండలానికి చెందిన శివరాత్రి శ్రీను (28) అనే వ్యక్తి మృతి చెందాడు. మృతుని అన్న శివరాత్రి నరసయ్య, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గంభీరావుపేట మండలం గజసింగవరం గ్రామానికి చెందిన శివరాత్రి శ్రీను(28) వృత్తి రీత్యా కూలీ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం స్వంత పని నిమిత్తం తన గ్లామర్ బైక్ పై ఎల్లారెడ్డిపేట వైపు వెళ్తుండగా గొల్లపల్లి గ్రామ శివారులోని సత్య పీర్ల దర్గా మూలమలుపు వద్దకు చేరుకోగా తన ముందు వెళ్తున్న ట్రాక్టర్ జాలిని వెనుక నుండి ప్రమాదశాత్తు ఢీకొట్టడంతో తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే 108 సాయంతో సిరిసిల్ల ఆసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మరణించినట్లు తెలిపారు. ఈ మేరకు మృతుని అన్న శివరాత్రి నరసయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ కె. రాహుల్ రెడ్డి తెలిపారు.

# అభివృద్ధి చేసి చూపిస్తా

## - విమర్శకుల నోళ్లు మూయిస్తా - జగిత్యాలలో మౌలిక వసతులు కల్పన కోసం అనునిత్యం కృషి

## - ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**

జగిత్యాల పట్టణంలో మౌలిక వసతులు కల్పన కోసం అనునిత్యం కృషి తో అభివృద్ధి చేసి చూపించి విమర్శకుల నోర్లు మూయిస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.శుక్రవారం జగిత్యాల పట్టణ చింత కుంట మినీ ట్యాంక్ బండ్ వద్ద 15th ఫైనాన్స్ నిధులు 40 లక్షలతో సెంట్రల్ లైటింగ్ మరమ్మత్తులు, వెహికల్ మౌంటెడ్ స్కై లిఫ్ట్ లాడర్ ను ప్రారంభించి,అనంతరం చింతకుంట స్మశాన వాటికలో 10 లక్షల సాధారణ నిధులతో రోడ్డు నిర్మాణ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు.చింతకుంట స్మశాన వాటిక పరిశుభ్రత పాటిస్తు ఉత్తమ విధులు నిర్వహిస్తున్న సఫాయి కార్మికుడు రాములును శాలువాతో సత్కరించి అభినందించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ చింత కుంట ను అభివృద్ధి చేసి సుంద



రంగా మార్చడం జరిగిందనీ,ఓపెన్ జిమ్‌తో ఎంతోమంది ప్రజలకు ఉపయోగంగా మారిందన్నారు.చింత కుంట స్మశాన వాటిక అభివృద్ధి తో పేద మధ్యతరగతి ప్రజలకు ఎవరైనా చనిపోయినా ఆ తర్వాత కార్యక్రమాలకు నివాస యోగ్యంగా ఉపయోగ పడుతుందన్నారు. జగిత్యాల పట్టణంలో మౌలిక వసతులు కల్పన కోసం అనునిత్యం కృషి చేస్తానని,50 కోట్ల నిధులకు అతి త్వరలో జీవో విడుదల కానుందన్నారు.అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం పనిచేస్తానని, ప్రజల భాగస్వామ్యంతో పట్టణం అభివృద్ధి సాధ్యమన్నారు.ప్రతి ఒకరు ఒక మొక్కను నాటాలి అని పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన, డి ఈ ఆనంద్, ఎ ఈ శరన్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, నాయకులు బాలే శంకర్ ,సమీండ్ల శ్రీనివాస్,కప్పల శ్రీకాంత్,పంబల రాము, ఆరుముల్ల పవన్,పద్మావతి పవన్,గుర్రం రాము, రజియుద్దీన్, దుమాల రాజ్ కుమార్,రాజు, జిలానీ, గౌస్,రమేష్,శ్రీనివాస్,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అమృత్ 2.0 పథకంతో మున్సిపాలిటీల అభివృద్ధి

## - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

అమృత్ 2.0 పథకం తెలంగాణలో నీటి సరఫరా మురుగునీటి మెరుగుపరిచడానికి ఉద్దేశించిన జాతీయ పథకం అని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్లోని మీటింగ్ హాల్ లో జెడి.అశ్విని, డిటిసిపి.ఏడి. జ్యోతి సంబంధిత అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అటల్ మిషన్ ఫర్ రిజువనేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్ఫర్మేషన్ పథకం ద్వారా ప్రతి ఇంటికి కుళాయి ద్వారా నిరంతరాయంగా నీటి సరఫరాను అందించాలని, మురుగునీటి శుద్ధి పారుదల వ్యవస్థలను మెరుగుపర్చి పట్టణ జీవన ప్రమాణాలను పెంపొందించాలనే అమృత్ 2.0 పథకం ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం సయుక్తంగా అమృత్ 2.0 పథకం ప్రాజెక్టను నిర్వహిస్తు న్నాయి. ఈ పథకాన్ని సక్రమంగా వినియోగించు



కున్నట్లయితే పచ్చదనం బహిరంగ ప్రదేశాలను, పార్కులను అభివృద్ధి చెంది పట్టణా ల సౌకర్యాల విలువలు పెరుగుతాయని తెలి పారు. దేశంలోని నగరాలను, పట్టణాలను స్వయం సమృద్ధిగా మరియు నీటి సురక్షిత పట్టణ కేంద్రాలుగా మార్చే దిశగా ఈ పథకం ముందుకు సాగుతుందని, దాదాపు 500 నగరాల్లో మురుగునీటిపారుదల మరియు సెప్టేజ్ నిర్వహణ యొక్క సార్వత్రిక కవరేజ్, నీటి వనరుల పునరుజీవనం పచ్చని ప్రదేశాల అభి వృద్ధి వంటి కీలక రంగాలపై దృష్టి సారించగా పట్టణ మౌలిక సదుపాయాలను ఆధునీకరించడం మరియు నీటి భద్రతను పెంచడం అమృత్ 2.0 లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు.జిల్లాలోని మున్సిపాలిటీల పరిధిలోగల చెరువులు, నాళా లను సంబంధిత అధికారులను సమన్వయం చేసుకుంటూ మున్సిపల్ అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. చెరువుల ఎఫ్టిఎల్, బఫర్ జోన్ పరిధిలను నిత్యం పరిశీలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన

**సూర్య, గొల్లపల్లి**



మహిళా భద్రత మాదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన కార్యక్రమంను జగిత్యాల జిల్లా గొల్లపల్లి లో నిర్వహించారు. శుక్రవారం రోజున స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల గొల్లపల్లిలో కళా శాల ప్రిన్సిపాల్ అధ్యక్షతన జరిగిన భరోసా కార్యక్రమంలో భాగంగా ఉపా ధ్యాయిని సుజాత విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ ఏదైనా అన్యాయానికి గురైనప్పుడు బాధపడకుండా గోల్డెన్ సర్కిల్ స్టార్ ఫర్ ఫియర్ మంకీ మైండ్ థెరపీల ద్వారా ఒత్తిడి నుంచి బయటపడచ్చని తెలిపారు. సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలని హితబోధ చేశారు. అనంతరం షీటీమ్స్ పూజిత మాట్లాడుతూ విద్యార్థులకు ఫోక్సో చట్టం గురించి అవగాహన కలిగించారు.గత నెల రోజులుగా జగిత్యాల గొల్లపల్లి మండలంలో అమ్మాయిలపై జరుగుతున్న సంఘటనలను గురించి వివరించారు.ఇంపాక్ట్ ఫౌండేషన్ నుండి వచ్చిన ట్రైనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలని దానికోసం కష్టపడాలని అంతేకాకుండా డ్రగ్స్‌కు అలవాటు అయిన వారు ఎవరైనా ఉంటే వారి వివరాలను 1908 నెంబర్‌కు ఫోన్ చేసి తెలియజేయాలని, విద్యార్థులు జీవిత లక్ష్యాలు సాధించే విధంగా అనేక ప్రేరణ కలిగించే నిజ జీవిత సంఘటనలను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మల్లయ్య, స్టూడెంట్ కౌన్సిలర్ రాంప్రసాద్, కళాశాల అధ్యాపకులు ప్రసాద్ రాజు, తిరుపతి, బాలరాజు, నాగలక్ష్మి, శ్రీనివాస్, రత్నాకర్, సంతోష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## రక్షణ వ్యవస్థ పట్ల అవగాహన,గౌరవం కలిగి ఉండాలి

**- రాయికల్ ఎస్సై సుధీర్ రావు**

**సూర్య,రాయికల్**

రక్షణ వ్యవస్థ,చట్టాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన,గౌరవం కలిగి ఉండా లనీ రాయికల్ ఎస్సై సుధీర్ రావు అన్నారు.పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం అక్టోబర్ నెలలో “ఓపెన్ హౌస్” కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువత, ప్రజలు పోలీసు



శాఖ పనితీరును దగ్గరగా తెలుసుకునే అవకాశం కల్పిస్తారు.దీనిలో భాగంగా శుక్రవారం కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు రాయికల్ పోలీస్ స్టేషన్ సందర్శించి,వివిధ రకాల విషయాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో రిసెప్షన్,కేసుల నమోదు,దర్యాప్తు ప్రక్రియ వంటి వాటిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్సై సుధీర్ రావు మాట్లాడుతూ సైబర్ మోసాలు,ఇతర ఆన్‌లైన్ నేరాల గురించి, పోలీసుల నిఘా వ్యవస్థ నేరస్తులను పట్టుకొనే విధానం, ఉపయోగించే టెక్నాలజీ నగరంలో సీసీ కెమెరాలు పనితీరు పర్యవేక్షణ గురించి ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మొక్క జొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు ఎమ్మెల్యే హామీ

**సూర్య జగిత్యాల**



మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ లక్ష్మీపూర్ రైతు పరస్పర సహకార సంఘం సభ్యులు శుక్రవారం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను కలిశారు.లక్ష్మీ పూర్ గ్రామంలో మొక్క జొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని,గ్రామంలో పరిసర గ్రామాల్లో మొక్క జొన్న సాగు విస్తీర్ణం ఎక్కువగా ఉందని కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు తెలిపి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

## నిరుపేద కుటుంబానికి ఏఎస్ఐ ఆర్థిక చేయూత

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం గోపులాపూర్‌కు చెందిన ముత్యాల రాజు తండ్రి కాంతయ్య మృతి చెందగా అమ్మకు కళ్ళు కనిపించవు. బార్యకు ఫిట్స్ వ్యాధి ఉంది, అనారోగ్యం కారణంగా చాలా డబ్బు ఖర్చు అయింది. రాజుకు కూడా చిన్న వయసులో కాలుకు ఇన్ఫెక్షన్ రాగా ఆపరేషన్ చేసి, ఐరన్ రాడ్ వేసినారు. బరువు పని చేయలేడు. వారి ఇల్లు గడవడానికి చాలా కష్టం అవుతుంది చేయూత నివ్వమని ప్రార్థించగా, ఏఎస్ఐ రాజేశుని శ్రీనివాస్ నిర్వహిస్తున్న వాసవి సేవాదళ్ జగిత్యాల మూడు వాట్సాప్ గ్రూపుల ద్వారా దాతల ద్వారా రూ. 37,446 రూపాయల సహాయం సేకరించారు. అట్టి డబ్బును ఇన్స్పెక్టర్ స్పెషల్ బ్రాంచ్ ఎండి ఆరిఫ్ అలీ ఖాన్, చేతుల మీదుగా శుక్రవారం అందజేసినారు. ఏఎస్ఐ శ్రీనివాస్ మంచి సేవా కార్యక్రమాలు చేస్తున్నాడని తన సేవలను కొనియాడారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

**సూర్య పెగడపల్లి**



మండలంలోని ఎల్లాపూర్ గ్రామంలో శుక్రవారం మండల పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. పశువుల్లో రోగ నిరోధక శక్తి పెంచేందుకు, వ్యాధి వ్యాప్తిని అరికట్టేందుకు ఉచిత పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పశువైద్యాధికారి హేమలత అన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది ఎండి జానీ శంకరయ్య, తిరుపతి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనాలను అందించాలి

**- ఎంపీడీవో ఓదెల రామకృష్ణ**

**సూర్య కోరుట్ల రూరల్**




ప్రాథమిక పాఠశాల హరిజనవాడ పైడిమడుగు హరిజనవాడలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథక నిర్వహణను ఎంపీడీవో ఓదెల రామకృష్ణ పరిశీలించి విద్యార్థులను మధ్యాహ్న భోజన పథకాన్ని ఇలా నిర్వహిస్తున్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ఫుడ్ మెనూ తప్పక అమలు చేయాలని నాణ్యతగా ఉండాలని స్వచ్ఛమైన నాణ్యత గల భోజనాలను విద్యార్థులకు అందజేయాలని,మధ్యాన భోజనాలు నిర్వాహకులకు తెలిపారు.అనంతరము విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేశ్వర్ తదిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

# పెద్దపల్లి

శనివారం 25 అక్టోబర్ 2025



### సింగరేణిలో అరుదైన ఖనిజాల

# ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు సంసిద్ధం

**- సింగరేణి కీలక ఖనిజ రంగంలో మరో ముందడుగు**

**- సింగరేణి ఓవర్ బర్డెన్, ఫ్లై యాష్, మట్టి, నిరుపయోగ మెటీరియల్ నుంచి రేర్ ఎర్త్ ఎలిమెంట్స్**

**- త్వరలోనే పైలట్ ప్లాంట్ నిర్మాణం - సీఎండీ నేనావత్ బలరాం నాయక్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా కీలక ఖనిజ రంగంలో కూడా ప్రవేశించాలని నిర్ణయించిన నేపథ్యంలో ఈ దిశగా మరో ముందడుగు వేసింది. రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు సింగరేణి ప్రాంతంలో రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ గుర్తించి ఉత్పత్తి చేయడానికి ఒక ప్రయోగాత్మక ప్లాంట్ నిర్మాణం చేపట్టాలని నిర్ణయించింది. ఈ మేరకు హైదరాబాద్ సింగరేణి భవన్‌లో గురువారం కేంద్ర ప్రభుత్వ అధికారిక పరిశోధన సంస్థ ఎన్.ఎఫ్.టి.డి.సి (నాన్ ఫెర్రస్ మెటీరియల్స్ టెక్నాలజీ డెవలప్ మెంట్ సెంటర్) తో ఒక ఒప్పందం కుదుర్చుకుంది. ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ తరపున చైర్మన్ & ఎండీ నేనావత్ బలరాం, ఎన్.ఎఫ్.టి.డి.సి నుంచి ఎన్ఎఫ్టిడీసీ డైరెక్టర్ బాలసుబ్రమణ్యన్ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ వివరాలను ఛైర్మన్ & ఎండీ ఎన్. బలరాం నాయక్ వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యలను మరింత వేగవంతం చేస్తుందని, దీనిలో భాగంగా సింగరేణి ప్రాంతంలో లభ్యమవుతున్న రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉనికిని తెలుసుకోవడానికి, లభ్యమవుతున్న రేర్ ఎర్త్ ఎలిమెంట్స్‌ను ఉత్పత్తి చేయడానికి ప్రయోగాత్మకంగా ఒక ప్లాంట్‌ను కొత్తగూడెం ప్రాంతంలో ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, దీనికి సంబంధించిన సాంకేతిక సహాయాన్ని ఎన్.ఎఫ్.టి.డి.సి సంస్థ నుంచి తీసుకుంటున్నామన్నారు. ఈ ప్రయోగాత్మక ప్లాంట్‌లో సింగరేణి ఓవర్ బర్డెన్ మట్టిలో లభించే రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ తో పాటు, సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం నుండి వెలువడే ఫ్లై యాష్ లోను, ఇతర వేస్ట్ మెటీరియల్స్ లోను లభ్యమయ్యే రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ను గుర్తిస్తామని, ప్రయోగాత్మకంగా వీటిని ఉత్పత్తి చేయడం కూడా జరుగుతుందన్నారు. రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ లభ్యత శాతం, ఉత్పత్తికి గల అవకాశాలు, వ్యాపార కోణంలో లాభదాయకత తదితర విషయాలను దృష్టిలో పెట్టుకొని తదుపరి పెద్ద ఎత్తున ప్లాంట్లను ఏర్పాటు చేసే అవకాశం ఉందన్నారు. ఈ సందర్భంగా ఎన్.ఎఫ్.టి.డి.సి ఉన్నతాధికారులు మాట్లాడుతూ, సింగరేణి సంస్థలో తాము ఇప్పటికే పరిశోధనలు ప్రారంభించామని, కొన్ని కీలక ఖనిజాలు ఓవర్ బర్డెన్ మట్టిలోనూ, సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం నుండి వెలువడే ఫ్లై యాష్ లోను ఉన్నట్లు గుర్తించామని, కొత్తగా స్థాపించనున్న పైలట్ ప్లాంట్ ద్వారా మరింత సమగ్రమైన సమాచారం లభించనుందన్నారు. సింగరేణి సంస్థతో కలిసి పనిచేయడం తమకెంతో సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్ (పీ అండ్ పీ) కొప్పుల వెంకటేశ్వర్లు, జీఎం(కో-ఆర్డినేషన్, మార్కెటింగ్) తాడబోయిన శ్రీనివాస్, జీఎం (బిజినెస్ డెవలప్మెంట్) రాందాస్, జీఎం (ఎక్స్ ప్లోరేషన్) శ్రీనివాసరావు, ఎన్.ఎఫ్.టి.డి.సి డిప్యూటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ లోకేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పండ్ల తోటలు పరిశీలన...

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలం లోని గట్టుసింగారం శివారులో సాగు చేస్తున్న నిమ్మ,జామ, సీతాఫల్, అల్లనేరేడు పామాయిల్ సాగు చేస్తున్న తోటలను మండల ఉద్యానవన విస్తరణ అధికారి బోడుకల రాము పరిశీలించారు.దుర్గంపూడి రవీందర్ రెడ్డి సాగుచేస్తున్నటువంటి సీతాఫల్, అల్లనేరేడు, జామ, నిమ్మ, దుర్గంపూడి కమలాకర్ రెడ్డి 4వ సంవత్సరం పామాయిల్ చేస్తున్నావంటి 7.20 ఎకరాల పామాయిల్ సాగు చేసే రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలని మండల ఉద్యానవన విస్తరణ అధికారి సూచించారు. నాటిన తర్వాత 14 నుండి 18 నెలల వరకు ఎలాంటి పొత్తులు (ఆడ, మగ పూల గుత్తులు) ఉండకుండా తొలగించాలి.ప్రతి రోజు ప్రతి మొక్కకి 200-400 లీటర్ల పై బడి మొక్క వయస్సు బట్టి నీరందించాలని అన్నారు. పామాయిల్ తోటల్లో ఎప్పుడు తేమ ఉండే విధంగా చూసుకోవాలి. నీరును బిందు సేద్య పద్ధతిలో మైక్రో జెట్స్‌తో అందించాలి.ఎరువులను బిందు సేద్య పద్ధతి ( ఫర్టిగేషన్) ద్వారా నీరందించాలి. ముఖ్యంగా బిందుసేద్యం ఎప్పటికప్పుడు వారం లేదా పది రోజులకు ఒకసారి లోపల ఉండే (మెష్) జాలిలను శుభ్రంగా ఉంచుకోవడం వలన మొక్కలకి లేటరల్ పైపుల ద్వారా చెట్టు చెట్టుకి సమానంగా నీరు అందించవచ్చును.పామాయిల్ సాగు చేసే ఆసక్తిగల రైతులు పట్టాదారు పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా జిరాక్స్, ఒక ఫోటోతో పాటు మీకు ఏదైనా ఉద్యానవన శాఖ సబ్సిడీల సమాచారం కోసం బి. రాము 8919896772 సంప్రదించవలన్నారు.వారితో పాటు రైతులు దుర్గంపూడి కమలాకర్ రెడ్డి, శ్రీనివాస రెడ్డి, రాజేందర్, శంకర్, పెద్దులు,మహేష్, తిరుమల ఫీల్డ్ ఆఫీసర్ అరవింద్, రైతులు ఉన్నారు.

## వరి చిరు సంచుల క్షేత్రాలను పరిశీలించిన కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు

**- వరిలో విత్తనోత్పత్తి పట్ల రైతులకు అవగాహన**

**సూర్య ముత్తారం**



వరి చిరు సంచుల క్షేత్రాలను పరిశీలిం చిన కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్ర వేత్తలు. ముత్తారం మండలం లోని హరిపురం గ్రామంలో చిరు సంచుల క్షేత్ర పరిశీలనలో భాగంగా ఈ వానాకాలం జూన్ మొదటి వారంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యా లయం పరిశోధన కేంద్రాల్లో అభివృద్ధి చేసిన నాణ్యమైన వరి రకాల కె.ఎన్.ఎమ్12510, కె.ఎన్.ఎమ్ 12368, కె.ఎన్.ఎమ్7715, కె.ఎన్.ఎమ్ 12472, కె.ఎన్.ఎమ్13555. విత్తనాలను గ్రామానికి ముగ్గురు అభ్యుదయ రైతులకు కృషి విజ్ఞాన కేంద్రం రామగిరి ఖిల్లా వారు ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని, రైతులు ప్రతి సీజన్లో విత్తనాన్ని కొనకుండా వరి రకా న్ని అభివృద్ధి చేసుకొని విత్తనాలుగా వాడుకుంటే, విత్తన పెట్టుబడి మిగలడ మే కాకుండ అధిక దిగుబడులు పొందవచ్చునని ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఏ. శ్రీనివాస్ తెలిపారు. మన జిల్లాలో వరి ప్రధానమైన పంట. ఈ ఏడు వరి పంటలకు తెగుళ్ల విస్తృతంగా వ్యాప్తి చెందాయని, వరి పంట ఈని గొలుసులు బయటకు వచ్చాక గింజ గట్టి పడకుండా తాలుపోయి తెల్లగా నిలబడిపోతుంది, ఆకులు ఎర్ర బారుతున్నాయని ఈ సమస్య వివిధ చీడ పీడల ద్వారా ఏర్పడుతుందని, గత మాసంలో అధిక వర్షాలు కురవడం ప్రస్తుత వాతావరణ పరిస్థితుల ప్రభావం, అధిక యూరియా వాడడం వల్ల ఇట్టి చీడ పీడలు అన్ని పొలాలకు వ్యాప్తి చెందాయని ఈ సందర్భంగా శాస్త్ర వేత్త డాక్టర్ పిల్లి కిరణ్ రైతులకు పలు సూచనలతో పాటు వరిలో చీడపీడల పట్ల అవగాహన కల్పించారు. కృషి విజ్ఞాన కేంద్రం, రామగిరిఖిల్లా వారు అందించిన వరి రకాలు వరిలో ఎండాకు తెగులు, సుడిదోమ, కనిసల్లిని తట్టుకున్నాయని రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరి సాగు రైతులు వేల్పుల సంపత్ రావు, మహేందర్ తదితర రైతులు పాల్గొన్నారు.




## మండల అభివృద్దే ప్రధాన లక్ష్యం

**- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

**సూర్య జూలపల్లి**



మండల అభి వృద్దే ప్రధాన లక్ష్యంగా నిధులు తీసుకొస్తు న్నట్లు పెద్దపల్లి ఎమ్మెల్యే చింత కుంట విజయ రమణారావు అన్నారు.శుక్రవారం పెద్దాపూర్ గ్రామంలో ప్రధాన రహదారి నుండి కుర్మపల్లి వరకు కోటి రూపాయల నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఇప్పటివరకు మండలంలో ఇప్పటివరకు ఏ ప్రభుత్వంలో చేయనటు వంటి అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకొని శరవేగంగా గ్రామాల అభివృద్ధి చేయించుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఎస్ఈ చక్రవర్తి,డిఈ రాజమౌళి, ఎంపీడీవో పద్మజ, ఏఈ రాజశేఖర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గోల్డ్ మెడల్, బ్రాస్ మెడల్ సాధించిన ఆనందికి సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సౌత్ ఇండియా అథ్లెటిక్ ఛాంపియన్షిప్‌లో గోల్డ్ మెడల్, జూనియర్ నేషనల్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్‌లో బ్రాస్ మెడల్ సాధించిన నల్లవెల్లి ఆనందిని సెంటినరీ కాలనీలోని స్టేడియంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు శాలువాతో సన్మానించారు. మరిన్ని పతకాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎండి.మంజూరు, గౌతం శంకరయ్య, కొప్పుల రవీందర్ రావు, నల్లవెల్లి శంకర్, బొద్దుల సురేష్, ఏ.బాబురావు, మేడగొండ రాజన్న, పుప్పాల గట్టయ్య, గుమ్మడి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డిని పరామర్శించిన దాసరి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం మీర్జంపేట్ గ్రామానికి చెందిన రామిడి రాధమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత రామిడి కుటుంబ సభ్యులను పెద్ద పల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డితో పాటు పలువురు అధికారు లు, నాయకులు శుక్రవారం పరామర్శించారు. రాధమ్మ మృతికి గల కార ణాలను అడిగి తెలుసుకున్నారు. రాధమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాల్వ శ్రీరాంపూర్ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డితోపాటు ఆయన సోదరులు రామిడి సమ్మిరెడ్డి, రామిడి రవీందర్ రెడ్డి, రామిడి వెంకట్ రెడ్డిలను పరామర్శించిన పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి. కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ నూనెటి సంపత్ యాదవ్, మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి, ముత్తారం మాజీ సింగిల్విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, కాల్వ శ్రీరాంపూర్ మాజీ సర్పంచ్ ఆడెపు రాజు, మాజీ సర్పంచులు పుప్పాల నాగార్జున రావు, సిరికొండ కొమురయ్య, మాజీ ఎంపిటిసి గూడెపు జనార్దన్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు కిషన్ రెడ్డి, నాయకులు ఉయ్యాల ఓదెలు, గోప్ప సతీష్, కొమురయ్య, సుధాకర్ రెడ్డి, లక్ష్మణరావు, మూల రాజు, రవి, మహేందర్ రెడ్డి, కుమార్, సదానందం, తిరుపతి,లతో పాటు ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ఆయా పార్టీల నాయకులు, అధికారులు తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**- తహశీల్దారు కార్యాలయం తనిఖీ - పాఠశాలల పరిశాలలను శుభ్రంగా ఉంచాలి**
**- విద్యార్థులతో సహా పంక్తి భోజనం చేసిన కలెక్టర్**

సూర్య - కథలాపూర్

మండలంలోని దుంపేట, కథలాపూర్ గ్రామాల్లోని నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల ను శుక్రవారం జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పరిశీలించారు. అంతకుముందు తహశీల్దారు కార్యాలయంలోని రికార్డులను, పి ఏం పోషణ్ పరిశీలనలో భాగంగా మండల కేంద్రంలోని లోని జిల్లా పరిషత్ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యం, విద్య పట్ల శ్రద్ధ చూపాలని ఉపాధ్యాయులకు సూచించారు. భోజనం నిర్వ



హణను, వంట సరుకుల నాణ్యతను, స్టోర్ రూమ్‌లో గల బియ్యం నాణ్యతను పరిశీలించి వంట నిర్వాహకులను ప్రభుత్వ ఆదేశానుసారం మెను ప్రకారంగా, శుభ్రమైన వాతావరణంలోనే విద్యార్థులకు వండి వడ్డించాలని సూచించి, పాఠశాలలో ఉన్నటువంటి ఖాళీ స్థలంలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి భోజన తీరు పట్ల సంతృప్తి చెందారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి జీవాకర్ రెడ్డి, డిఈఓ రాము, తహసిల్దార్ వినోద్ కుమార్, ఎంపీడీవో శంకర్, ఎంఈఓ శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న 2009 బ్యాచ్ ఎస్సైలు

**- కిడ్నీ మార్పిడి చేయించుకున్న ఇన్స్పెక్టర్‌కి ఆర్థిక సహాయం**

సూర్య కరీంనగర్



కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స చేయించుకుని కోలుకుంటున్న తమ బ్యాచ్ సభ్యులు, హైదరాబాద్ పిసిఆర్ లో విధులు నిర్వహిస్తున్న ఇన్స్పెక్టర్ ఎం.వరప్రసాద్ గారికి అండగా నిలబడటంలో భాగంగా, 2009 ఎస్సై బ్యాచ్ సంక్షేమ కమిటీ గొప్ప మానవత్వాన్ని చాటుకుంది. తమ సంక్షేమ కార్యక్రమాలలో భాగంగా, ఇన్స్పెక్టర్ ఎం. వరప్రసాద్ వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 5,14,000/- (ఐదు లక్షల పద్నాలుగు వేల రూపాయల) భారీ ఆర్థిక సహాయాన్ని ప్రకటించింది. ఈ మొత్తానికి సంబంధించిన చెక్‌ను బ్యాచ్ సభ్యులు స్వయంగా హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో అందజేశారు. ఇటీవలే కిడ్నీ మార్పిడి చేయించుకున్న ఇన్స్పెక్టర్ వరప్రసాద్ కి తమ బ్యాచ్ తరపున మద్దతు తెలియజేస్తూ, ఆయన త్వరగా సంపూర్ణంగా కోలుకోవాలని ఈ సందర్భంగా బ్యాచ్ సభ్యులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు బగ్గని శ్రీనివాస్ (వరంగల్ రేంజ్), జి. శ్రీనివాస్ వర్మ, ఎ.మధుసూధన్ రెడ్డి, జి.కె. ప్రసాద్ (హైదరాబాద్ రేంజ్) వంటి ప్రముఖులు హాజరయ్యారు. వారు ఇన్స్పెక్టర్ వరప్రసాద్‌ను పరామర్శించి, ఆయన త్వరగా కోలుకోవాలని శుభాకాంక్షలు తెలియజేశారు. 2009 బ్యాచ్ ఎస్సైలు సామాజిక బాధ్యతతో తమ సహోద్యోగికి ఆపద సమయంలో చూపిన ఈ మద్దతు ఎందరికో ఆదర్శనీయం అని, ఈ సహాయం పట్ల కమిటీ సభ్యులు సంతృప్తి వ్యక్తం చేశారు.

## మాదక ద్రవ్యాల వ్యసనంతో బంగారం లాంటి జీవితం పతనం

**- ఏపిప ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగేశ్వర్ గాలిపల్లి**
**- సాన్విలో నషా ముక్తి భారత అభియాన్ కార్యక్రమం**

సూర్య కరీంనగర్



మత్తు మాదకద్రవ్యాల వ్యసనం యువత యొక్క బంగారు భవిష్యత్తును సర్వనాశనం చేస్తుందని, తద్వారా వ్యక్తి అభి వృద్ధి, కుటుంబ అభివృద్ధి ఆగిపోతుంది అని ప్రముఖ సైకాలజిస్ట్, ఏపిఏ ఇండియా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేశ్వర్ గాలిపల్లి అన్నారు. ఈరోజు ప్రకృతి- ఐఆర్‌సిఏ రెహాబిలిటేషన్ సెంటర్ మరియు అడ్వాన్స్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ అఫ్ ఇండియా ఆధ్వర్యంలో స్థానిక రేకుర్తి లోని సాన్వి డిఫెన్స్ కాలేజీలో జరిగిన నషా ముక్తి భారత్ అభియాన్ 5వాళ్ళ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన 'మిషన్ పరివర్తన్ సే నో టు డ్రగ్స్ యెస్ టు డ్రీమ్స్ అండ్ గోల్స్' అనే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆరోగ్య వంతమైన సమాజం నిర్మాణంలో మత్తు పదార్థములకు బానిస అవడం అనేది దుర దృష్టకరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఎర్రం శెట్టి మునిందర్, ప్రముఖ గ్రాఫాలోజిస్ట్ బొల్లంపల్లి సత్య ప్రకాష్, ప్రకృతి ఐఆర్‌సిఏ ఇంచార్జి మారుతి మోహన్ రావు, కల్పన, మహేష్, సంతోష్, సైకాలజిస్ట్ లు అనురాధ, అనివేణి, శిరీష,విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో మొక్క నాటిన చిన్నోడు

సూర్య బోయినపల్లి



మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో భాగంగా బోయినపల్లి మండలం తడగొండలో చిచ్చుల వరుణ్ రాజ్ నిత్యల కుమారుడు లీహన్ తన జన్మదినం సందర్భంగా వారి ఇంటి ఆవరణలో మొక్కను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని భావితరాల వారికి పర్యావరణన్ని అందించాలని కోరారు. కుటుంబ సభ్యులు,హరిత సేన సభ్యులు కమల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జాగృతి జిల్లా ప్రధాన కార్యదర్శిగా మ్యాకల తిరుపతి నియామకం

సూర్య కరీంనగర్



తెలంగాణ జాగృతి విస్తరణలో భాగంగా ఈరోజు కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా చొప్పదండి నియోజకవర్గం రుక్మాపూర్‌కు చెందిన మ్యాకల తిరుపతిని నియమిస్తూ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కవితక్క ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ నియామకం వెంట నే అమలులోకి వచ్చిందని తెలియజేశారు జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియ మితులైన మ్యాకల తిరుపతిని జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్, జిల్లా నాయకులు గాలిపల్లి రత్నాకర్, పెండ్యాల మహేష్ తదితరులు శుభా కాంక్షలు తెలియజేశారు.

## కరీంనగర్ జాగృతిలో చేరిన ఉద్యమకారులు

సూర్య కరీంనగర్



జాగృతిని కరీంనగర్ జిల్లాలో బలోపేతం చేయడంలో భాగంగా జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని కేంద్ర జాగృతి కార్యాలయంలో పలువురు నేతలు జాగృతిలో చేరినారు. వారికి జాగృతి అధ్యక్షురాలు కవితక్క స్వయంగా జాగృతి కండువాలు కప్పి జాగృతిలో చేర్చుకున్నారు జాగృతి చేరిన వారిలో తెలంగాణ ఉద్యమ కారుడు, బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం సీనియర్ నాయకుడు పెండ్యాల మహేష్, తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ మాజీ ఉపసర్పంచ్ బుడిద పర్శారం గౌడ్, తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు చంటి శ్రీనివాస్, బిఆర్ఎస్ యువజన విభాగం జిల్లా నాయకులు దెబ్బటి సూర్య, పెరుమండ్ల అభిషేక్, కరీంనగర్ బ్యూటీ అసోసియేషన్ సభ్యులు కోండ్ర శోభరాణి, మౌనిక, తదితరులు జాగృతిలో చేరినారు. ఈనెల 25 నుండి రాష్ట్ర వ్యాప్తంగా జాగృతి జనం బాట కార్యక్రమం మొదలవుతుంది అందులో భాగంగా ఈనెల 31 తేదీ వచ్చే 1 తేదీ నాడు కరీంనగర్ జిల్లాలో జనం బాట మొదలవుతుంది ఈ కార్యక్రమాన్ని జాగృతి నాయకులను ప్రజలు మేధావులును ఉద్యోగ నిరుద్యోగులను, వ్యాపార వర్గాలను, డాలర్లను ఇంజనీర్లను, అడ్వకేట్స్ లను పెద్దఎత్తున భాగస్వామ్యం చెయ్యాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జాగృతి ఆరోగ్య విభాగం అధ్యక్షుడు మేకల తిరుపతి, రూప, విజయ, కొత్తురి రఘు, శ్రీరాముల రమేష్, గర్షకుర్తి విద్యాసాగర్‌లతో పాటు పలువురు మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## సౌత్ వెస్ట్ జోన్ జూడో పోటీలకు వాగ్దేవి విద్యార్థులు ఎంపిక

సూర్య కరీంనగర్ టౌన్



లారా జూడో అకాడమీలో జరిగిన జూడో అంతర్ యూనివర్సిటీ ఎంపిక పోటీలలో గెలిచి,నవంబర్ 10 నుండి 14 వ తేదీ వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రం భోపాల్ లోని సేజ్ యూనివర్సిటీ లో జరిగే సౌత్ వెస్ట్ జోన్ అంతర్ యూనివర్శిటీ స్థాయి జూడో ఛాంపియన్ షిప్ పోటీలకు కరీంనగర్ పట్టణం లోని స్థానిక వాగ్దేవి డిగ్రీ, పీజీ కళాశాలకు చెందిన డిగ్రీ ప్రథమ సంవత్సరం విద్యార్థి దెంజిల్, ద్వితీయ సంవత్సరం విద్యార్థి పల్లెపు చందు ఎంపికయ్యారని వాగ్దేవి డిగ్రీ, పీజీ కళాశాల చైర్మన్ గోవిందవరం కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ గోవిందవరం కృష్ణ విద్యార్థిని అభినందించారు. కళాశాల చైర్మన్ జి కృష్ణ మాట్లాడుతూ కళాశాలలోని విద్యార్థులకు విద్య తో పాటుగా పలు రకాల క్రీడల్లో శిక్షణ అందించి, వారిని యూనివర్సిటీ, జాతీయ స్థాయిలో పాల్గొనే విధంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా జూడో సౌత్ వెస్ట్ జోన్ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు దెంజిల్ మరియు పల్లెపు చందులను కళాశాల డైరెక్టర్ పూరెళ్ల రాజశేఖర్ గౌడ్, ప్రిన్సిపాల్ ఏ మునిందర్ గౌడ్, పీజీ ఇంచార్జి పి రమేష్, పీడీఏ శ్రీనివాస్, అధ్యాపకులు అభినందించారు.

## కొనుగోలు కేంద్రాలలో మద్దతు ధర పొందాలి

**- మార్కెట్ వైస్ చైర్మన్**

సూర్య, జమ్మికుంట రూరల్



రైతులందరూ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్మి మద్దతు ధర పొందాలని జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి అన్నారు. శుక్రవారం మడిపల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ప్రజా ప్రభుత్వంలో రైతులకు సన్న రకం వడ్లకు బోనస్ కల్పిస్తూ రైతుల పక్షాన నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్ర మంలో మాజీ ఎంపిపి నేరెళ్ల రాజమల్లు, మార్కెట్ డైరెక్టర్ ఎగ్గెటి సదానందం, మాజీ ఉప సర్పంచ్ సత్యం, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు సాంబ శివా రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మ్యాకమల్ల అశోక్ పాల్గొన్నారు.

## బిసిలకు రక్షణ చట్టాలు కల్పించాలి

సూర్య, వీణవంక



ఎస్సీ, ఎస్టీలకు ఏ విధంగానైతే రక్షణ చట్టాలు ఉన్నాయో అదే మాదిరిగా బిసిలకు కూడా రక్షణ చట్టాలు కల్పించాలని బిసి ముస్లిం (ఏబిఈ) తెలంగాణ రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటి సభ్యుడు మహమ్మద్ యూసుఫ్ డిమాండ్ చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద విద్య, ఉద్యోగ, రాజకీ యాల్లో 42 శాతం రిజర్వేషన్ల సాధనకై బిసి రిజర్వేషన్ బిల్లును 9వ, షెడ్యూల్‌లో చేర్చాలనే డిమాండ్ తో నిర్వహించిన మహా ధర్నాలో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యంత వెనకబడిన బిసి కులాలకు స్థానిక సంస్థల్లో ఉప వర్గీకరణ చేసి రిజర్వేషన్ కల్పించాలని, బిసిలకు సంబంధించిన బడ్జెట్లను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నామినేటెడ్, కార్పొరేషన్ పదవుల్లో సామాజిక న్యాయం పాటించి బిసి, ఎస్సీ, ఎస్టీలకు దామాషా ప్రకారం నియమించా లని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## పెద్దమ్మ తల్లి ఆలయంలో 36వ శుక్రవారం అన్న ప్రసాద వితరణ

సూర్య, వీణవంక

వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలోని పెద్దమ్మ తల్లి దేవాలయంలో అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి ఆధ్వర్యంలో గత 36 శుక్రవారాలుగా జరుగుతున్న అన్నప్రసాద వితరణ కార్యక్రమం శుక్రవారం జరిగింది. వి6 రిపోర్టర్ దూలం అంజి జన్మదినం సందర్భంగా, వారి కుటుంబ సభ్యులైన భార్య సునీత, కుమారులు సాయి తేజ, రాజ్ కుమార్, తల్లి దూలం రాధమ్మ ఈ 36వ శుక్రవారం అన్న ప్రసాద వితరణను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి చైర్మన్, అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్ మాట్లాడుతూ ఇక్కడ కొలువైన శ్రీ పెద్దమ్మ తల్లి భక్తుల కోరికలు తీర్చే ఇలవేల్పుగా కొలువబడుతుందని తెలిపారు. రాత్రి 8 గంటల నుండి 10 గంటల వరకు గణేష్ కళాబృందం వారిచే భజన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్, ఆలయ అర్చకులు ముక్తవరపు శ్రీధరాచార్యులు, ఫౌండేషన్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

### ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

# ఉత్సాహభరితంగా జెనెసిస్ గాల 2025 ప్రెషర్స్ పార్టీ వేడుకలు

**సూర్య కరీంనగర్**



స్థానిక శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల స్వయం ప్రతిపత్తి కరీంనగర్ లైఫ్ సైన్సెస్ విభాగాల ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతోత్సవ వేడుకలు జీవశాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో శుక్రవారం రోజు ఏర్పాటు చేసిన స్వాగతోత్సవ వేడుకలలో అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కల్వకుంట రామకృష్ణ నేతృత్వంలో డిగ్రీ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు అత్యంత వైభవోపేతంగా జెనెసిస్ గాల 2025 పేరుతో స్వాగతం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అధ్యాపక సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ కళాశాల పరిచయం కళాశాల సంస్కృతి కళా కళాశాల చరిత్ర వారసత్వ విశేషాలతో పాటుగా రానున్న రోజుల్లో విద్యార్థులు కళాశాలలో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ మంచి లక్ష్యం ఏర్పాటు చేసుకొని దానిని చేరుకొని కళాశాల చరిత్రను స్థిర స్థాయిలో నిరపాలని తల్లిదండ్రుల ఆశయాలను అధ్యాపకుల యొక్క మేధా సంపత్తిని వినియోగించుకొని ద్వితీయ తృతీయ సంవత్సర విద్యార్థుల యొక్క అనుభవాలను రంగరించుకొని విజయతీరం వైపు అడుగులు వేయాలని డాక్టర్ సురేందర్ రెడ్డి గారు పేర్కొని,విద్యార్థులను అభినందిస్తూ ఆశీస్సులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణ మాట్లాడుతూ స్వాగతం వేడుకలు విద్యార్థుల పరిచయాలతో పాటుగా భవిష్యత్తు ప్రణాళికలకు తోడ్పడుతుందని మొదటి సంవత్సర విద్యార్థుల్లో దాగివున్న తెలియని బిడి యం వెళ్లిపోయి నిబిడీకృతమైన శక్తులు వెలికితీయడానికి తోడ్పడుతుందని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన జీవశాస్త్ర విభాగాల ద్వితీయ తృతీయ విద్యార్థులను అభినందిస్తూ వారికి దిక్సూచిలా పనిచేసిన అధ్యాపక బృందానికి వివిధ విభాగాల అధిపతులకి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ ఇలాంటి మంచి సాంప్రదాయ బద్ధమైన వేడుకలు కళాశాలను కళాశాల అభివృద్ధిలో ఇనుమడింప చేయాలని అభిలసించారు. కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు వృక్షశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ తిరు కోవెల శ్రీనివాస్, జంతుశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ కిరణ్మయి కామాద్రి, రసాయన శాస్త్ర విభాగాధిపతి మేజర్ రేళ్ళ సంజీవ్, తెలుగు భాష విభాగాధిపతి డాక్టర్ బూర్ల చంద్రశేఖర్, హిందీ భాష విభాగాధిపతి డాక్టర్ కొమురు రెడ్డి, మైక్రోబయాలజీ విభాగాధిపతి డాక్టర్ రౌతు రాధాకృష్ణ, ఆంగ్ల భాష విభాగాధిపతి ఎన్ శ్రీనివాసులు కంప్యూటర్ శాస్త్ర విభాగాధిపతి ఎన్ ఆంజనేయులు, జీవ సాంకేతిక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ శ్యామల చంద్ర, డాక్టర్ మాలతి లతో పాటుగా అధ్యాపకులు డాక్టర్ పడాల తిరుపతి, డాక్టర్ మహమ్మద్ తాహీర్ హుస్సేన్, డాక్టర్ బుంగ తిరుపతి, డాక్టర్ కందుకూరి కళాజ్యోతి, డాక్టర్ ఆసంపల్లి స్వరూప రాణి, డాక్టర్ మహమ్మద్ తాజుద్దీన్, డాక్టర్ తోట మహేష్, డాక్టర్ సాయి కృష్ణ, డాక్టర్ ప్రీతి, డాక్టర్ సమత, డాక్టర్ మృదుల, డాక్టర్ లత తదితరులు పాల్గొన్నారు.




## సీనియర్ సివిల్ జడ్జ్ జిల్లా కారాగారం పరిశీలన

**సూర్య కరీంనగర్**



జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలకు అనుగుణంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి కె వెంకటేష్ జిల్లా కారాగారాన్ని సందర్శించి ఖైదీలకు అందుతున్న సేవలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విచారణ ఖైదీలతో మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని డబ్బుపై వ్యామోహంతో గంజాయి సేవించిన, అమ్మిన, కలిగి ఉన్న కఠినమైన శిక్షలు కలవని, నేరాలు అలవాటు చేసుకోకూడదని తెలియజేశారు. విచారణ ఖైదీలు జిల్లా కారాగారాన్ని ఒక పరివర్తన కేంద్రంగా భావించాలని,కారాగారంలో గడిపిన కాలంలో సత్ప్రవర్తనతో మెలిగి బయటకు వెళ్లిన తర్వాత క్షనికావేశానికి లోను కాకుండా ఉండాలని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జితో పాటు లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్, జైలరు శ్రీనివాస్, సబ్ జైలర్ రమేష్ నాయక్‌తో పాటు కారాగార సిబ్బంది పాల్గొన్నారు.

## స్వంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**
**- ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజలో పాల్గొన్న సుడా చైర్మన్**

**సూర్య కరీంనగర్**



పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలు మోసపోయారని డబుల్ బెడ్రూం ఇళ్లు ఇస్తామని ఊదరగొట్టి ఒక్క ఇల్లు కూడా కట్టించలేదని ఆనాడైన ఈనాడైన ఇండ్లు నిర్మించి ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. హుస్సేనీ పురాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ భాద్యులు షబానా మహమ్మద్,సమద్ నవాబ్, హనీఫ్, మీరజ్, మసుమ్,ఖలీల్,బషీర్, జాఫర్, ముల్కలా కవిత, అస్తపురం తిరుమల, ఊరడి లత తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 26న జిల్లా స్థాయి సైక్లింగ్ పోటీలు

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో అనేక స్ఫూర్తిదాయకమైన కార్యక్రమాలను, పోటీలు నిర్వహించడం జరుగుతుందని కరీంనగర్ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ చైర్మన్ "అల్ఫోర్స్" డాక్టర్ వి,నరేందర్ రెడ్డి, అసోసియేషన్ అధ్యక్షులు కెప్టెన్ డాక్టర్ బి.మధుసూదన్ రెడ్డి, కార్యదర్శి సురభి వేణుగోపాల్, ప్రతినిధులు ఇ.రమేష్, జగదీశ్వర చారితో కలిసి స్థానిక కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్నహాక సమావేశానికి హాజరై వారు మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైక్లింగ్ చేయడం వలన ఎన్నో లాభాలు చేకూరుతాయని ప్రధానంగా ఆరోగ్యంగా ఉండగలుగుతారని, కార్యకలాపాలను చాలా హుషారుగా నిర్వర్తించవచ్చని వారు చెప్పారు. సైక్లింగ్ యొక్క ప్రాముఖ్యత దృష్టిలో పెట్టుకొని జిల్లా అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో రాష్ట్ర సైకిల్ అసోసియేషన్ వారి మార్గదర్శకమున ఇప్పటివరకు వివిధ రకాల పోటీలను నిర్వహించడం జరిగిందని తెలుపుతూ ఈనెల 26వ తేదీన ఉదయం 6:30 గంటలకు కరీంనగర్ జిల్లా కేంద్రంలోని శాతవాహన యూనివర్సిటీలో అండర్-14, అండర్-17, అండర్-19, అండర్-21, 21 సంవత్సరాలు పైగా బాలబాలికలకు పోటీలను నిర్వహించడం జరుగుతుందని వారు చెప్పారు.ఈ పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన వారిని నవంబర్ 1, 2 తేదీలలో యాదాద్రి భువనగిరిలోని హామిటాస్ పాఠశాలలో రంగారెడ్డి సైకిలింగ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహింపబడే అంతర్ జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని వారు తెలిపారు. పోటీలలో పాల్గొనేవారు సైకిల్ తో పాటు వయస్సు ధ్రువీకరణ పత్రాన్ని తీసుకొని రావాలని వారు చెప్పారు. మరిన్ని వివరాలకు 90327 62247 నందు సంప్రదించగలనని అన్నారు. డాక్టర్ కెప్టెన్ బి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఔత్సాహికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జిల్లా జట్టుకు ఎంపికై మన కరీంనగర్ క్రీడా స్ఫూర్తిని చాటాలని కోరారు.ఈ సన్నహాక సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.

## ఎస్జీఎఫ్ రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులు

**సూర్య కరీంనగర్**



క్రీడల ద్వారా ద్వారా విద్యార్థులకు ఒత్తిడి నుండి ఉపశమనం కలుగుతుందని, కార్యకలాపాలను చాలా ఉషారుగా పూర్తి చేయవచ్చని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో విద్యార్థులు రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన సందర్భంగా ఏర్పాటు చేసినటు వంటి అభినందన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు విద్యార్థు లను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులకు వివిధ క్రీడల్లో నైపుణ్యం వచ్చే విధంగా శిక్షణ ఇప్పించాలని, క్రీడలలో నైపుణ్యం పొందడానికి కావలసినటువంటి వనరులను సైతం సమకూర్చి వారికి అందించినట్లయితే విజయం తధ్యమవుతుందని వారు ఆశభావం వ్యక్తం చేశారు.ఈ క్రమంలో ఇటీవల కాలంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని గంభీరావుపేటలో నిర్వహించినటువం టి జోనల్ స్థాయి ఎస్జీఎఫ్ బాల బాలికల హ్యాండ్ బాల్ పోటీలలో పాఠశా లకు చెందినటువంటి జి.సుశాంత్, 9 తరగతి, డి.మహిత్ రెడ్డి 10వ తర గతి అండర్ -17 విభాగంలో అత్యుత్తమ ప్రదర్శన కనబరచడమే కాకుండా త్వరలో నిర్వహించబోయేటువంటి రాష్ట్రస్థాయి పోటీలకు ప్రాతినిధ్యం ఇవ్వబోతున్నారని సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు మన విద్యార్థులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం రంగాపూర్, పోతిరెడ్డి పేట గ్రామాలలో శుక్రవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయి. రంగాపూర్ గ్రామంలో సింగిల్ విండో ఆధ్వర్యంలో ప్రారంభమైన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సింగిల్ విండో చైర్మన్ ఎడవెల్లి కొండాల్ రెడ్డి ప్రారంభించారు. రైతుల ప్రయోజనం కోసం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ముద్రబోయిన శంకర్, సభ్యులు గూడూరి ప్రభాకర్ రెడ్డి, బొడ్డు అనసూర్య, దండ భాస్కర్ రెడ్డి, యాళ్ళ సుజాత, గోస్కుల శ్రీనివాస్, ప్రతాప ఆంజనేయులు, నరెడ్ల మధుసూధన్ రెడ్డి, రవీందర్, లింగరావు, సాయిలు, లక్ష్మారెడ్డి, సీఈవో గోస్కుల వివేక్, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**- పోతిరెడ్డి పేటలో...**

పోతిరెడ్డిపేట గ్రామంలో ఐకెపి కొనుగోలు కేంద్రంను హుజురాబాద్ ఎంపిడివో సునీత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తాటికొండ పుల్లాచారి, ఏపీఎం జ్యోతి, స్పెషల్ ఆఫీసర్ మౌనిక, కార్యదర్శి లావణ్య, మండల సమైక్య అధ్యక్షురాలు సుకన్య, గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు అంగిడి రజిత, ఎలకపల్లి హైమావతి, ఉమాపతి రావు, రైతులు పాల్గొన్నారు.

## ప్రేమ వివాహం హత్య కేసు

**- నలుగురికి జీవిత ఖైదు**
**- వీణవంక ఘటనలో కోర్టు కీలక తీర్పు**

**సూర్య కరీంనగర్**

వీణవంక మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో జరిగిన ప్రేమ వివాహం హత్య కేసులో కరీంనగర్ కుటుంబ కోర్టు కమ్ నాల్గవ అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి కోర్టు శుక్రవారం నలుగురు కుటుంబ సభ్యులకు జీవిత ఖైదు శిక్షను విధించింది. 2019లో నమోదైన (Cr. No. 131/2019) ఈ కేసులో దోషులుగా తేలినవారు. మండల ఓదేలు (48), మండల సంపత్ (28), మండల దేవేందర్ (25), మండల లక్ష్మి (45). వీరు తమ కుటుంబ సభ్యురాలు ప్రేమ వివాహం చేసుకున్న ఎ. శ్రీనివాస్‌ను హత్య చేసినట్లు కోర్టు నిర్ధారించింది. మొదట సెక్షన్ 307 (హత్యా ప్రయత్నం) కింద కేసు నమోదు చేయగా, బాధితుడు మరణించడంతో అది సెక్షన్ 302 (హత్య) r/w 34 IPCగా మార్చి విచారణ కొనసాగించారు. చివరగా కోర్టు నలుగురికి జీవిత ఖైదు శిక్షతో పాటు ఒక్కొక్కరికి రు.1,000 జరిమానా విధించింది.ఈ కేసును అప్పటి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎ. రాములు, SHO ఏ. తిరుపతి దర్యాప్తు పూర్తి చేశారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ జె. శ్రీ రాములు విజయవంతంగా వాదించారు. 2025లో కరీంనగర్ జిల్లా కోర్టుల్లో నమోదైన 22వ శిక్షిత తీర్పుగా ఇది నమోదైంది.

**NOTICE**
**IN THE COURT OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE AT KARIMNAGAR**
**O.S.No.558 of 2021**

Between:
**Bank Of India, Karimnagar R/by its Manager**
.....Plaintiff

AND

**Guvvala Sathyam**
....Defendant

To,
**Guvvala Sathyam S/o. Rajamallu R/o H.No.9-5-172, Shivanagar colony of Karimnagar District Proper-505 001 Cell:9618664333**
...Defendant

Take notice that the above Suit is filed by the above-named Plaintiff against you for Recovery of money of Rs.1, 46,807/- with future interest @ 8.80% and the same is **posted on 19.11.2025 at 10.30 A.M.** for your appearance. You are hereby directed by the Hon'ble court to appear before the said court on the date and time mentioned above. Otherwise, the matter will be heard on your absence.
Date: 25.10.2025
//BY ORDER OF THE COURT//
**Sd/-**
**AMBALLA MADHAVI**
**Advocate**
**Off: 7-2-894, Mankammathota, Karimnagar**
**Ph.no. 9849688963**

**గమనిక**

క్లాసీఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైములతో సూర్య దినపత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

# పోలీసు అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి.

## - పెద్దపల్లి డిసిపి పి. కరుణాకర్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా వారి త్యాగాలను స్మరిస్తూ శుక్రవారం పెద్దపెల్లి పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ రక్తదాన కార్యక్రమాన్ని పెద్దపల్లి డిసిపి పి. కరుణాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డిసిపి కరుణాకర్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణత్యాగాలు చేసిన అమరవీరులను స్మరించాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. ప్రజల భద్రత కోసం పోలీసులు ఎనలేని కృషి కృషి చేస్తున్నారు . విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలకు గుర్తుగా అమరవీరుల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని అన్నారు. సకాలంలో రక్తం అందించలేక ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని రక్తదానం ప్రాణదానంతో సమానమని ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరు రక్తదానం చేయవచ్చని అన్నారు. అమరవీరుల వారోత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరానికి 140 మంది స్వచ్ఛందంగా




ముందుకు వచ్చి రక్తదానం చేయగా వారిని డీసీపీ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏసిపి గజ్జి కృష్ణ, సీఐ లు ప్రవీణ్ కుమార్, పురుషోత్తం, సుబ్బారెడ్డి ఎస్ ఐ లు లక్ష్మణరావు, మల్లేష్, నరేష్, శ్రీధర్, ప్రవీణ్ పోలీసు సిబ్బంది, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

# గురుకుల విద్యార్థిని శ్రీ వర్షిత ఆత్మహత్యకు ప్రభుత్వం బాధ్యత వహించాలి

## - మృతురాలి కుటుంబానికి కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి - పాఠశాల ప్రిన్సిపల్‌ను సస్పెండ్ చేయాలి

## - మృతురాలి కుటుంబానికి 50వేల ఆర్థిక సాయం

**సూర్య, హుజురాబాద్**

వంగర బాలికల గురుకుల పాఠశాలలో చదువుతు శ్రీ వర్షిత ఆత్మహత్య కు ప్రభుత్వమే బాధ్యత వహించాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శుక్రవారం భీమదేవరపల్లి మండలం వంగర బాలికల గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన శ్రీ వర్షిత (17) పాఠశాల గదిలో ఆత్మహత్యకు పాల్పడింది. బాలిక మృతదేహాన్ని హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి పోలీసులు పోస్టుమార్టం కోసం తీసుకొని వచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆసుపత్రిలోని శ్రీ వర్షిత మృతదేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆత్మహత్యకు కారణాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆత్మహత్యకు పాల్పడిన చిన్నారికి న్యాయం చేయాలంటూ వర్షిత మృతదేహంతో అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీగా నాయకులు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తరలి వెళ్లారు. అక్కడ శ్రీ వర్షిత మృతదేహంతో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ హుజురాబాద్ మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన తిరుపతి కూతురు శ్రీ వర్షిత ప్రిన్సిపల్ వేధింపులు భరించలేక మరణించిందని ఆరోపించారు.





ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖ తన ఆధీనంలో పెట్టుకొని పేద విద్యార్థులకు న్యాయం చేయాల్సింది పోయి వారి ఆత్మహత్యలకు కారణం అవుతున్నారని ధ్వజమెత్తారు. కేసిఆర్ హయాంలో విద్యార్థులు అన్ని రకాల వసతులతో పాటు రక్షణతో కూడిన విద్యను అందించారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యార్థులకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలతో మొదలుకొని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, విద్యాసంస్థలలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. ఇటీవల కాలంలో ప్రభుత్వ నిర్లక్ష్యంతో పలు పాఠశాలల్లో విద్యార్థులకు ఎలుకలు, కుక్కలు, కోతులు కరిచిన సంఘటనలు కూడా ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్థ పాలనతోనే విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మృతురాలి కుటుంబానికి ప్రభుత్వం వెంటనే కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. శ్రీ వర్షిత ఆత్మహత్యకు కారణమైన ప్రిన్సిపాల్ ను విధుల నుంచి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అసమర్థ పాలనకు విద్యార్థుల జీవితాలు బలవుతున్నాయని అన్నారు. అనంతరం మృతురాలు వర్షిత కుటుంబానికి 50వేల ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రకటించారు. ఎమ్మెల్యే వెంట మృతురాలి తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# యువ చైతన్య సదస్సు విజయవంతం

## - విజ్ఞానంతోనే విజయ పథంలోకి - యువతీ మణులు చైతన్యానికి ప్రతిరూపాలు

## - సమాజ మార్పు, యువత చేతిలోనే - తమలోని నిద్రపోయిన శక్తిని మేల్కొలపాలి

## - కరీంనగర్ సదస్సులో మేధావుల దిశా నిర్దేశం - మహాదేవ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ

**సూర్య కరీంనగర్**

మహాదేవ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కరీంనగర్ ఎస్బిఎస్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించిన యువ చైతన్య సదస్సులో మేధకవులు, మేధావులు, వందలాది యువతీ యువకులు పాల్గొని ప్రేరణతో ఊగిపోయారు. ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉరుమల్ల విశ్వం సారథ్యం లో జరిగిన ఈ సాదస్సుకు ముఖ్య అతిధిగా జన విజ్ఞాన వేదిక వ్యవస్థాపాక అధ్యక్షుడు వెన్న పూస బ్రాహ్మరెడ్డి పాల్గొన్నారు. మేధావులు మాట్లాడు తూ, నాయకుల వెంట తిరిగితే నాయకులు అయిపోరూ నాయకత్వ లక్షణాలు అలవర్చు కుంటేనే నువ్వు మార్పు దిశ లో అడుగు పెడతావని పిలుపునిచ్చారు. సెల్‌ఫోన్ స్క్రీన్‌లలో కాదు, ఐలమ్మలాంటి పోరాటాలలోనే యువత భవిష్యత్తు దాగి ఉందన్నారు. విద్యతో పాటు సమాజానికి సేవ చేయాలనే తపన ఉండాలని సూచించారు.




అలాగే, మూడు నమ్మకాలను వదిలి, మనపై విశ్వాసం, సమాజంపై బాధ్యత, దేశంపై నిబద్ధత ఇవి జీవితాన్ని మార్చే మంత్రాలని స్పష్టం చేశారు. విజ్ఞానం వైపు అడుగులు వేయాలని, సాంకేతిక పరిజ్ఞానం ఆధునిక ప్రపంచంలో మనకు ఆయుధమని గుర్తుచేశారు. యువతీ యువకులు విద్యతో పాటు విలువలు, సంస్కారం, ఆత్మవిశ్వాసం కలగలిపి ముందుకు సాగాలని మేధావులు సూచించారు. మంచి వస్త్రధారణ, మనోధైర్యం, ఆత్మరక్షణ, ఇవే ఆధునిక యువతీ మణుల శక్తి చిహ్నాలన్నారు. సమాజంలో చైతన్యం రగిలించేది, కొత్త దిశ చూపేది యువతేనని స్పష్టం చేశారు. విమర్శ కాదు, విజ్ఞానం నేర్చుకో ఫిర్యాదు కాదు, ప్రయత్నం చెయ్యి అని మేధావులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు కవులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని యువతకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో చాకలి ఐలమ్మముని మనుమరాలు చిట్యాల శ్వేత ఐలమ్మ, శ్రీ రామోజు అంజనా దేవి, పి. సుగుణాకర్ రావు, చాట్ల శ్రీధర్, కె.వేణుగోపాల్, ఎం.అలేఖ్య, బి.కాంత, సామానపల్లి లక్ష్మి, వినోద్, నటేష్, రఘురాజు, తదితర మేధాకవులు 15 వందల మంది యువతీ యువకులు పాల్గొన్నారు.



# ఉద్యోగాలు, ఉన్నతమైన స్థానాల్లో స్థిరపడి ఆదర్శంగా నిలవాలి

## - ప్రతి విద్యార్థిని తమ ప్రాంత పిల్లలకు స్ఫూర్తిగా ఉండాలి

## - మెనూ ప్రకారం భోజనం పెట్టాలి

## - ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్

**సూర్య తంగళ్ళపల్లి**

నేరెళ్లలోని తెలంగాణ బాలికల గురుకుల విద్యాలయాన్ని ఇంచార్జి కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యాలయంలోని ఉద్యోగులు, సిబ్బంది హాజరు రిజిస్టర్ పరిశీలించి,ఎవరైనా సెలవులో ఉన్నారా అని ఆరా తీశారు.సెలవుల వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని సూచించారు. కిచెన్ లో మెనూ చార్ట్ ను పరిశీలించి,మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అనే వివరాలను సిబ్బందిని అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. స్టోర్ రూమ్ లో ఉన్న కూరగాయలు,కోడిగుడ్లు పరిశీలించారు.నాణ్యత సరిగా లేకపోవడంతో వాటిని సరఫరా చేసే కాంట్రాక్టర్లకు షోకాజ్ నోటీసు జారీ చేయాలని జిల్లా విద్యాధికారిని ఆదేశించారు. అందుబాటులో ఉన్న సరకుల వివరాల రిజిస్టర్ ను పరిశీలించారు.విద్యార్థుల వసతి గదులు పరిశీలించి,ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు.ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ విద్యార్థులతో మాట్లాడిన ఇంచార్జి కలెక్టర్ మీ అధ్యాపకుల భోధన ఎలా ఉంది? పరీక్షలకు ఎలా సన్నద్ధమవుతున్నారు? ఇంటర్మీడియట్ పూర్తయ్యాక ఎవరెవరు ఏయే విభాగాల్లో విద్యను అభ్యసించడానికి ఆసక్తిగా ఉన్నారు? మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా?అనే వివరాలను క్లుప్తంగా అడిగి తెలుసుకున్నారు.ప్రతి విద్యార్థిని నిత్యం విద్యను అభ్యసిస్తూ ఉత్తమ ప్రతిభ కనబర్చి టీచర్,లాయర్, ఇంజనీర్,డాక్టర్,తదితర రంగాల్లో స్థిరపడాలని, ఆర్థికంగా స్వతంత్రత సాధించాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థిని ఉన్నత స్థానాలకు ఎదిగితే తమ ప్రాంతంలోని మిగతా విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తారని స్పష్టం చేశారు.మెనూ లో అందించే పోషకాహారం ఖచ్చితంగా తినాలని సూచించారు. కష్టంగా కాకుండా ఇష్టపడి చదివితే మీరు నిర్దేశించుకున్న లక్ష్యం ఎంత పెద్దదైనా అది సాధించడానికి, ఉన్నత శిఖరాలను అధిరోపించడానికి సులభతరం అవుతుందని,ఈ విషయాన్ని గ్రహించి చదవాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.తనిఖీలో తహాశీల్దార్ జయంత్, ప్రిన్సిపాల్ రాధ, తదితరులు ఉన్నారు.

# మాస్టర్ ప్లాన్ రైతులకు నష్టం కలగకుండా రూపొందించాలి.

## - ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్.

**సూర్య జగిత్యాల**

జగిత్యాల పట్టణం మాస్టర్ ప్లాన్ ఉద్యోగి గైడ్ లైన్స్ ప్రకారం రైతులకు, ఇతరులకు ఇబ్బంది కలగకుండా నష్టం కాకుండా రూపొందించాలని ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ డి టి సి పి జాయింట్ డైరెక్టర్ అశ్వినీ ని కోరారు. జగిత్యాల అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ రాజాగౌడ్ కార్యాలయంలో డి టి సి పి జాయింట్ డైరెక్టర్ అశ్వినీ ,రీజనల్ ఆఫీస్ ఎ డి జ్యోతి, జగిత్యాల మున్సిపల్ అధికారులతో జగిత్యాల పట్టణ మాస్టర్ ప్లాన్ విషయం లో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. జగిత్యాల పట్టణ మాస్టర్ ప్లాన్ ఉద్యోగి గైడ్ లైన్స్ ప్రకారం రైతులకు ఇతరులకు ఇబ్బంది కలగకుండా నష్టం కాకుండా రూపొందించాలన్నారు. రిక్రియేషన్ జోన్, ఇండస్ట్రియల్ జోన్ ల విషయంలో రైతులకు ఇబ్బంది కలగకుండా రెవెన్యూ అధికారుల తో చర్చించాలనీ, మాస్టర్ ప్లాన్ అనేది జగిత్యాల పట్టణ భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా ఉండాలన్నారు. డి టి సి పి జాయింట్ డైరెక్టర్ అశ్వినీ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన, టి పి ఓ శ్రీనివాస్, టి పి బి ఓ శ్రీకర్ పాల్గొన్నారు.



# పదో తరగతి విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించాలి

**- జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జిల్లాలోని పదవ తరగతి విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో మెరుగైన ఫలితాలు సాధించేలా ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్లాలని కలెక్టర్ బి.సత్యప్రసాద్ మండల విద్యాధికారులు స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు సూచించారు. కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, విద్యాశాఖ అధికారి కే.రాము తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.పదో తరగతి విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన కార్యాచరణ ప్రణాళిక మేరకు సాయంత్రం ప్రత్యేక తరగతులను కచ్చితంగా నిర్వహించేలా ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.పది పరీక్షల్లో ఉత్తీర్ణత పెరిగేలా నాణ్యతతోకూడిన బోధన జరిగేలా చూడాలని కోరారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు టీచర్లు వ్యక్తిగత శ్రద్ధతో బోధించాలని సూచించారు. జిల్లాలో 7289 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయబోతున్నట్లు తెలిపారు. ప్రత్యేక తరగతుల నిర్వహణ, సకాలంలో సిలబస్ పూర్తి, పోషకుల సమావేశముల నిర్వహణకు కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు. నిర్దేశిత కార్యాచరణ ప్రణాళిక అమలు చేసి ఉత్తీర్ణత పెరగడానికి మెరుగైన బోధన అందించాలని తెలిపారు. విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంచడానికి ఉపాధ్యాయులు తీసుకుంటున్న చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. జాతీయస్థాయిలో జిల్లా స్థానం ర్యాంకింగ్ తక్కువగా ఉందని క్షేత్రస్థాయిలో మీరు చేసే కార్యక్రమాలు తప్పనిసరిగా ఆన్లైన్లో గాని ఆప్లోడ్ గాని డాటాని అప్డేట్ చేస్తేనే జిల్లాస్థాయి ర్యాంకింగ్ పెరుగుతుంది కాబట్టి అందరు ఎంఈఓ స్కూల్ కాంసెడ్ మాస్టర్లు సంబంధిత ప్రధానోపా ధ్యా యులకు సూచించి ఆ విధంగా అప్డేట్ చేయించగలరని, మధ్యాహ్న భోజన విషయంలో గానీ, టాయిలెట్స్ విషయంలో గానీ, పాఠశాల పరిశుభ్రత అంశాలలో గాని ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని అందుకు అందరూ బాధ్యత వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## మొక్క జొన్న కొనుగోలు పరిమితిని సడలించాలి

**సూర్య,రాయికల్**



మొక్క జొన్న కొనుగోలు ఎకరానికి 18 క్వింటాలు పరిమితిని సడలించి,30 కింటల వరకు కొనుగోలు చేయాలని రైతు నాయకులు తురగ శ్రీధర్ రెడ్డి అన్నారు.ఈ మేరకు శుక్రవారం రైతులతో కలిసి ఆయన మండల వ్యవసాయ అధికారి ముక్తేశ్వర్ కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎకరానికి 30 నుండి 35 క్వింటాళ్ల వరకు మొక్క జొన్న పండిస్తారనీ,కానీ రాష్ట్ర ప్రభుత్వం మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రంలో ఎకరానికి 18 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తామని ఆంక్షలు విధించడం సబబు కాదన్నారు.ఇలాంటి ఆంక్షల వలన రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని,దళారులకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందనీ ఆయన అన్నారు.రైతులు పండించిన మొక్కజొన్నలు ఎకరానికి 30 క్వింటాలు వరకు కొనుగోలు చేసి, రైతులను ఆదుకోవాలని వినతి పత్రంలో కోరారు.ఈ కార్యక్రమంలో రైతు నాయకులు సుతారి తిరుపతి, బోడగం రాజు,బోడగం రాము,నీలి రాములు,కిరణ్ రెడ్డి,నరేష్,నవీన్ రెడ్డి,మల్లారెడ్డి పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరులను స్మరిస్తూ రక్తదాన శిబిరం ఏర్పాట్లు

**- డిఎస్పి రాములు**

**సూర్య కోరుట్ల టౌన్..**




పోలీస్ అమరవీరుల సంస్మరణ లో భాగంగా జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు కోరుట్ల సర్కిల్ పోలీసుల ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ వారి సహకారంతో కోరుట్ల పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మెట్ పల్లి డిఎస్పి రాములు ప్రారంభించారు.ఈ రక్తదాన శిబిరంలో పోలీస్ అధికారులు,సిబ్బందితో పాటు స్థానిక యువత,వ్యాపారస్తులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి డిఎస్పి చేతుల మీదుగా పండ్లను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్పి రాములు మాట్లాడుతూ.. పోలీస్ అమరవీ రులను స్మరిస్తూ రక్త దానం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన అందరికీ అభినందనలు తెలియజేశారు.శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణ త్యాగాలు చేసిన పోలీస్ అమరవీరులను స్మరించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు.ప్రతీ మూడు నెలలకు ఒకసారి ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం ద్వారా తాజాగా శరీరంలోకి కొత్త రక్తం ఉత్పత్తి అయ్యి ఆరోగ్యంగా ఉంటామని సూచించారు.కావున ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడడటానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ రక్తదాన శిబిరాలలో సుమారు 100 యూనిట్ల రక్తాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ వారికి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు,ఎస్.ఐ లు చిరంజీవి,శ్రీధర్ రెడ్డి,జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సెక్రటరీ మంచాల కృష్ణ,కార్యనిర్వాహక కమిటీ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్ ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్లో విద్యార్థులకు ఓపెన్ హౌస్

**సూర్య సారంగాపూర్**



సారంగాపూర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సారంగాపూర్ ఎస్సై పాకాల గీత పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎస్సై గీత మాట్లాడుతూ పోలీస్ శాఖ ప్రజలకు అందిస్తున్న సేవలపై, పోలీస్ శాఖ పనితీరు, వైర్లెస్ సెట్ ద్వారా మాట్లాడే విధానం, పోలీసు లాకప్, ఎఫ్ఐఆర్ రిజిస్ట్రేషన్ విధానం, సీసీ కెమెరాల పనితీరు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ చేసే విధానం, డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల జరిగే నష్టాలు, డయల్ 100 సేవలు, రిసెప్షనిస్ట్ పనితీరు గురించి విద్యార్థులకు వివరించారు. 24 గంటలకు ప్రజలకు అందుబాటు లో ఉండి శాంతి భద్రతలు కాపాడేందుకు ముందు ఉంటుందని తెలిపారు. పాత నేరస్తులను గుర్తుపట్టడానికి ఫింగర్ ప్రింట్ ద్వారా గుర్తించడం లాంటి వివిధ అంశాలపై ,పోలీసు ఆయుధాల పనితీరు, సంఘవిద్రోహ శక్తుల చేతిలో చనిపోయిన పోలీస్ అమరవీరుల గురించి, భరోసా సెంటర్, షి టీమ్ పోలీసులు, ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు. .విద్యార్థులు విద్యతో పాటు సమాజంలో జరుగుతున్న పరిణామాల పై అవగహన పెంచుకోవాలన్నారు. విద్యార్థులు తప్పనిసరిగా పోలీస్ స్టేషన్ అంటే ఏమిటి, అది ప్రజలకు శాంతి భద్రతల విషయంలో ఏ విధంగా ఉపయోగపడుతుందని, దాని పని విధానం ఏవిధంగా ఉంటుందో తెలుసుకోవాల్సిన అవసరం ఉందని ఎస్సై గీత పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది నవీన్, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మసీదు అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**



జగిత్యాల 4వ వార్డ్లోని కౌసర్ మసీదు అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయగా,అభివృద్ధి పనులు పూర్తి అయి మంజూరురైనా 3,25,000/- చెక్కును మసీదు కమిటీకి జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా వార్డ్ తాజా మాజీ కౌన్సిలర్ క్యాదాసు నవీన్ మాట్లాడుతూ ఎంతోమంది నాయకులు వచ్చారనీ కానీ మన ఎమ్మెల్యే మాత్రమే మసీదు అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేశారన్నారు.మసీదు అభివృద్ధి పట్ల ఆయన చూపిన ఆసక్తికి, సహకారానికి మనందరం ఎప్పటికీ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు తోడుగా ఉండాలి అని తెలిపారు.ఇదే సందర్భంలో మసీదు కమిటీ సభ్యులు, మైనారిటీ యువత, వార్డ్ సభ్యులుసంజయ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. వెంట నాయకులు క్యాదాసు నాగయ్య, అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, చెట్పల్లి సుధాకర్, క్యాదాసు నవీన్, కుసరి అనిల్, ఇర్ఫాన్, గాదె కార్తీక్, మజీద్ కమిటీ సభ్యులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## జీతాలు ఇప్పించండి సార్

**- ఎంపీడీవోకు ఫీల్డ్ అసిస్టెంట్ల వినతిపత్రం**

**సూర్యకోనరావుపేట**



ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లకు మూడు నెలలుగా జీతాలు లేవని, తమకి వెంటనే జీతాలను ఇప్పించాలని ఎంపీడీవో కు వినతి పత్రం అందజేశారు. కోనరావుపేట సంఘం ప్రెసిడెంట్ ల సంఘం ప్రెసిడెంట్ తాళ్లపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ... గత మూడు నెలలుగా జీతాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, జిల్లా ఉన్నతాధికారులకు విన్నవించి తమకు వేతనాలు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శంకర్ రెడ్డి, ఏపీఓ శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం కోశాధికారి తాడు తిరుపతి, వైస్ ప్రెసిడెంట్ సరిత,జిల్లా కార్యవర్గ సభ్యుడు తాళ్ళపల్లి శశికాంత్,సహాయ కార్యదర్శి నరేష్ , ఫీల్డ్ అసిస్టెంట్ల తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించానున్న "ఎమ్మెల్యే"

**సూర్య కొడిమ్యాల**



కొడిమ్యాల మండలంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శనివారం ప్రారంభించనున్నట్లు. మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు గడ్డం జీవన్ రెడ్డి తెలిపారు మండలంలోని పూడూర్, చెప్యాల, కొడిమ్యాల, రామకిష్టాపూర్ ల లోని ఐ కె పి సెంటర్లు అలాగే ప్యాక్స్ సెంటర్ల ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించానున్నారు అని తెలిపారు.

## మహిళ కూలీలపై తేనెటీగల దాడి

**- 15 మంది పత్తి కూలీలకు తీవ్రగాయాలు**

**-హస్పటల్లో చేర్పించిన స్థానికులు**

**-బాధితులకు పరామర్శించిన నాయకులు**

**సూర్య కోనరావుపేట**



దినసరి కూలీలో భాగంగా పత్తి ఏరేందుకు వెళ్లిన మహిళ కూలీల పై తేనెటీగలు దాడి చేశాయి.ఈ ఘటనలో 15 మందికి తీవ్రగాయాలు కావడంతో స్థానిక వేములవాడ ఏరియా ఆస్పత్రికి తరలించి వైద్యసేవలందిస్తున్నారు. కోనరావుపేట మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన మహిళ కూలీలు కనగర్తి గ్రామంలో పత్తి వేరేందుకు శుక్రవారం ఉదయమే వచ్చారు. పత్తి ఏరేందుకు సన్నద్ధమైనా కూలీలపై ఒక్కసారి తేనెటీగలు దాడి చేయడంతో భయంతో పరుగులు పెట్టారు. ఈ దాడిలో కొందరు సృహకోల్పోగా, మరికొందరికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు స్పందించి, వేములవాడ ఆస్పత్రికి తరలించి, మెరుగైనా చికిత్స అందిస్తున్నారు. దాడిలో గాయపడిన వారిని మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య,బీఆర్ఎస్ వేములవాడ ఇంచార్జీ చల్మెడ లక్ష్మినరసింహారావు, మాజీ జడ్పీ చైర్పర్సన్ న్యాలకొండ అరుణ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాలదేవయ్య, మాజీ ఎంపీపీ చంద్రయ్య, నాయకులు మంతెన సంతోష్, రాఘవరెడ్డి తదితరులు పరామర్శించారు.



# బజరంగ్దళ్ ఆధ్వర్యంలో నిరసన

**సూర్య జగిత్యాల అర్బన్**

విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ గో రక్షక్ విభాగం రాష్ట్ర పిలుపుమేరకు జగిత్యాల పట్టణంలోని తహసీల్ చౌరస్తా వద్ద శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా గో రక్ష ప్రముఖ్ ఆడెపు నరేష్ మాట్లాడుతూ ఈ నెల 22 రోజున భాగ్యనగర్ లోని రాంపల్లి వద్ద గోరక్షకుడు సోనూసింగ్ పై ముష్కర రజాకార్ కార్యకర్త , గోహంతకుడు ఇబ్రహీం తన అనుచరులతో కలిసి తుపాకీతో కాల్పులు జరిపిన సంఘటన ఆటవిక రాజ్యాన్ని తలపించేలా ఉన్నది అన్నారు. గోహత్యానిషేధ చట్టాన్ని అమలుచేయవలసిన తెలంగాణా రాష్ట్రప్రభుత్వం చేష్టలుడిగి ముష్కర మూకలకు కొమ్ముకాస్తున్నందున తరచుగా ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయి.. నిందితులను కఠినంగా శిక్షించవలసిన పోలీసులు ప్రమాదకర పరిస్థితులలో హాస్పిటల్ లో చికిత్సపొందుతున్న సోనూసింగ్ పై లేనిపోని ఆరోపణలను చేస్తూ




కేసును తప్పుదోవ పట్టించేవిధంగా వ్యవహరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. అవసరమైతే ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి అయినా సరే దుండగులకు కఠిన శిక్ష పడేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. నగరంలోని రౌడీషీటర్ల వద్ద అక్రమంగా ఉన్న ఆయుధాలను తక్షణమే స్వాధీనం చేసుకోవాలి. భాగ్యనగరం నలువైపులా రహదారులపై 24 గంటలు పని చేసే విధంగా పోలీసుల చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి అక్రమ ఆవులు యొక్కరవాణాను అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. లేనట్లయితేహిందూ సమాజం హిందూ సంఘాలు తీవ్రమైన ఆందోళనలను చేపట్టడం తప్పనిసరి అవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి కస్తూరి రాజన్న, మామిడాల రాములు, జిల్లా సహ కార్యదర్శి గాజోజు సంతోష్, గోరక్ష జిల్లా సహ్ ప్రముఖ్ ,ఆముద సంతోష్, పట్టణ అధ్యక్షులు జిట్టవేణి అరుణ్ కుమార్ , ఎదురుగట్ల పరంధాం , గొల్లపెలి ప్రకంద ప్రముఖ్ యం.సత్యం ఎ .శ్రీధర్, నగర బజరంగ్ దళ్ ప్రముఖ్ పాదం మహేందర్, గో రక్ష ప్రముఖ్ దుర్గం కృష్ణ , భుమేష్ ,రాహుల్, సుజిత్, హిందు వాహిని విభాగ్ సంపర్క ప్రముఖ్ వేముల సంతోష్ బిజెపి సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ రాజు, ఆరవ లక్ష్మీ , లింగంపేట శ్రీనివాస్ , సిపెల్లి రవీందర్ , ఠాకూర్ కిషోర్ సింగ్ , చీటి చంద్ర శేఖర రావు , వీరబత్తిని అనిల్ కుమార్ , మెరుగు ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి మంత్రి పరామర్శ

**సూర్య పెగడపల్లి**

రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వ్యక్తిగత డ్రైవర్ చందు తల్లి నర్సమ్మ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మండలంలోని ల్యాగలమర్రి గ్రామానికి చేరుకుని నర్సమ్మ పార్థివ దేహానికి పూల మాల నివాళులు అర్పించి, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మంత్రి వెంట కాంగ్రెస్ నాయకులు ఓరగల శ్రీనివాస్, కదారి తిరుపతి, ఇస్లావత్ రవి నాయక్, మందపల్లి అంజయ్య, మారం కొమురయ్య, పన్నాటి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కార్తీకమాసంలో అమ్మవారి దర్శనం ఎంతో శ్రేష్టం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



కార్తీకమాసం చాలా విశిష్టమైనదని , ఈ మాసంలో అమ్మవారు, శివుడిని దర్శనం చేసుకుంటే మంచి జరుగుతుందని 108 శ్రీచక్ర సహిత శ్రీ లలితమాత ఆలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ చెల్లం స్వరూప అన్నారు. లలితామాత ఆలయం, శ్రీ సూర్య ధన్వంతరి ఆలయాల్లో శుక్రవారం సుహాసినీలు ఘనంగా కుంకుమ పూజలు నిర్వహించారు. జగిత్యాల పట్టణ చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో శుక్రవారం పర్వదినాన్ని పురస్కరించుకొని, మాతలు అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలిత సహస్ర నామాల స్తోత్ర పారాయణం గావించారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించారు. జగిత్యాల రూరల్ మండలం పొలాసలోని శ్రీ చక్ర సహిత లలితామాత ఆలయంలో ఫౌండరి ట్రస్ట్ చైర్మన్ చెల్లం స్వరూప ఆధ్వర్యంలో మహిళలు లలితా సహస్రనామ పారాయణం చేసి, శ్రీ చక్రాలకు కుంకుమ పూజలు చేయగా చెల్లం స్వరూప మరకత శ్రీ చక్రానికి భక్తి శ్రద్ధాలతో కుంకుమ పూజ చేశారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు. అనంతరం స్వరూప మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత దొరుకుతుందన్నారు. అందుకే భక్తులు ఆలయాలు సందర్శించి భక్తి భావం పెంపొందించుకోవాలని స్వరూప సూచించారు. ఈ కార్యక్రమములో పొలాస ఆలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య, జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, మహేందర్, సత్తయ్య, డాక్టర్ వడ్లగట్ల రాజన్న, వోద్నాల శ్రీనివాస్, గంగాధర్,ఉటూరి కళ్యాణి, హరిత, ఉటూరి అర్చన,వోద్నాల లత, శ్వేత, భీమేశ్వరి, యశోద, గంగమ్మ, గంగమ్మ, అర్చకులు శ్రీహరి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి డా. రఘు పరామర్శ

**సూర్య మల్లాపూర్**

మండలంలోని గుండంపల్లి గ్రామానికి చెందిన మారు తుక్కన్న ఇటీవల అనారోగ్యంతో మరణించగా కుటుంబ సభ్యులు మాజీ ఉపసర్పంచ్ వేణు ను బిజెపి సీనియర్ నాయిలు డా.రఘు శుక్రవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరి వెంట స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఎంపికైన జగిత్యాల విద్యార్థులు

**సూర్య జగిత్యాల టౌన్**



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో కరీంనగర్లో నిర్వహించిన టేబుల్ టెన్నిస్ రాష్ట్రస్థాయి పోటీలలో జగిత్యాలకు చెందిన గోపు మణిదీప్ రెడ్డి బిడిగే అభిరామ్, మోక్షప్రద అండర్ 17 విభాగంలో అత్యంత ప్రతిభ కనబరిచి నవంబర్ నెలలో ఖమ్మంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అంతేకాకుండా జోనల్ స్థాయిలోనే జగిత్యాల జిల్లా ఓవరాల్ సెకండ్ ఛాంపియన్గా నిలిచి జగిత్యాల జిల్లా ప్రజలు గర్వపడే విధంగా రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను ఎస్ఎం అకాడమీ జనరల్ సెక్రటరీ కోచ్ పోడేటి శ్రీకాంత్ గారితో పాటు జగిత్యాల జిల్లా ఎస్ఎం టేబుల్ టెన్నిస్ అకాడమీ సభ్యులు ఎంపికైన విద్యార్థులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు

## నిరాదరిస్తున్న కన్న కూతురు

**- సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ను ఆశ్రయించిన వృద్ధురాలు**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామానికి చెందిన రాండ్ల గంగరాజు అనే వృద్ధురాలిని ఆమె కూతురు సుమలత నిరాదరిస్తూ, తిట్టి, కొట్టి ఇంట్లోంచి గెంటివేసిందని జగిత్యాల జిల్లా కేంద్రంలో సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ను ఆశ్రయించింది. తన భర్తను మభ్యపెట్టి ఒక ఎకరం 36 గుంటల భూమిని తమ కూతురు సుమలత తన కొడుకు పేరిట గిఫ్ట్ డీడ్ చేయించుకుందని, అట్టి డీడ్ రద్దు చేయాలని రోదిస్తూ విలేకరులతో ఆవేదన వ్యక్తం చేసింది. ఈ మేరకు ఆర్డీవో మధుసూదన్ కు ఫిర్యాదు చేయగా ఆ కూతురు పై వయోవృద్ధుల రక్షణ చట్టం కింద కేసు నమోదు చేశారు. ఈ కార్యక్రమం లో సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, ఉపాధ్యక్షులు పి. హన్మంత్ రెడ్డి, ప్రతినిధులు విశ్వనాతం, ప్రకాష్ రావు, విజయలక్ష్మి, రాధ, తదితరులున్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**సూర్య చందుర్తి**

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా చందుర్తి ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో చందుర్తి పోలీస్ శాఖ ప్రభుత్వ పాఠశాలలో6నుండి 10వ తరగతి చదివే విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సంస్మరణవారోత్సవాల్లో భాగంగా ఈ వారాంతము ప్రతిరోజు రోజుకో కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నామని దానిలో భాగంగా మాదకద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థుల పాత్ర పోలీసుల శాంతిభద్రతల చర్యలు అనే అంశంపై వ్యాసరచన నిర్వహించి నట్లు ఆయన తెలిపారు. మండలంలోని నర్సింగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎస్సై రమేష్ సందర్శించి విద్యార్థులు రాసిన వ్యాసరచన అంశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


## మా ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలను పోస్ట్ చేసినవారిపై చర్యలు తీసుకోవాలి.

**- వేములవాడ నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వంశీ**

**సూర్య - కథలాపూర్**



మా నాయకుడు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పై ఫేస్ బుక్ లో అనుచిత వ్యాఖ్యలను పోస్ట్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు వేములవాడ నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కాశవత్రి వంశీ ఫిర్యాదు చేశారు.శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై నవీన్ కుమార్ కు వినతి పత్రం అందజేస్తు రుద్రంగి గ్రామానికి చెందిన గెంటే ప్రశాంత్ అనే వ్యక్తి మా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పేరు ప్రతిష్టలు దెబ్బతినేల ఫేస్ బుక్ ఖాతాలో అనుచిత వ్యాఖ్యలను పోస్ట్ చేశారని, ఆయనను వెంటనే అరెస్టు చేయాలని కోరారు.



## ఆలయ పునరుద్ధరణ ఉత్సవాల్లో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు

**సూర్య మల్లాపూర్**

మండలంలోని రేగుంట గ్రామంలో పురాతనమైన ఆంజనేయస్వామి ఆలయ పునరుద్ధరణ ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన, శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొన్నారు. ఆంజనేయ స్వామిని దర్శించుకుని పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో రాజోజీ సదానందవారి, ఏనుగు రాజారెడ్డి, దండికె రమేష్, ఎడమల శిశుపాల్ రెడ్డి, దండికె బుచ్చి రాములు, కాటిపెల్లి రవీందర్ రెడ్డి, పన్నాల అంజయ్య, నిమ్మల జలేంధర్ తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాలను ఆకస్మంగా తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్ లత

**సూర్య కొడిమ్యాల**



మండలంలోని కేజీబీవీ పాఠశాలను శుక్రవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత ఆకస్మికంగా తనిఖీ చేశారు అనంతరం ఆమె విద్యార్థులను మధ్యాహ్నం భోజనం తో పాటు తదిత అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు అనంతరం విద్యార్థినిలతో కలిసి భోజనం చేశారు ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ కిరణ్, ఆర్ ఐ కరుణాకర్, కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ఉద్యోగుల సంక్షేమానికి సింగరేణి పెద్దపీట

## -ఆర్జీ-2 జిఎం బండి వెంకటయ్య

**సూర్య, సెంటినరీ కాలనీ**



మహిళా ఉద్యోగుల సంక్షేమానికి సింగరేణి పెద్దపీట వేస్తుందని ఆర్జీ-2 జిఎం బండి వెంకటయ్య అన్నారు. ఆర్జీ-2 ఏరియా పరిధి లో పూర్తి చేసుకున్న పలు నిర్మాణాలను ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య వివిధ విభాగాల అధిపతులతో కలిసి ప్రారంభించారు. ఆర్జీ-2 జిఎం కార్యాల యంలో మహిళా ఉద్యోగుల కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'క్రెష్ %డ% రెస్ట్ హాల్' ను జీఎం బండి వెంకటయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమం కొరకు ఎన్నో కార్యక్రమాలను చేపట్టిందని, మహిళా ఉద్యోగుల సంక్షేమం లో భాగంగా మహిళా ఉద్యోగుల కొరకు ప్రత్యేకంగా క్రెష్ %డ% రెస్ట్ హాల్ ను ప్రారంభించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ వసతిని మహిళా ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం జిఎం కార్యాలయ సిబ్బంది వాహనాల కొరకు పార్కింగ్ షెడ్ ను ప్రారంభించారు. అలాగే మహాత్మా గాంధి నగర్ లో మల్టీ పర్పస్ హాల్ ను ప్రారంభించారు. అనంతరం సివిల్ డిపార్ట్మెంట్ లో మల్టీ పర్పస్ హాల్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ నాయకులు జిగురు రవీందర్, ఎస్వోటు జిఎం ఏం.రాముడు, ఏరియా అధికార ప్రతినిధి %డ% డిజిఎం (పర్సనల్)అరవింద్ రావు, సివిల్ డిజిఎం ధనుంజయ్, ఏరియా ఇంజనీర్ సుజన్ మెహర్, ఏరియా రక్షణాధికారి సంతోష్, డిజిఎం (ఫైనాన్స్) రామచంద్ర, ఐటీ మేనేజర్ అశ్విని, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరులను స్మరిస్తూ రక్తదాన శిబిరం ఏర్పాటు

### - మెట్ పల్లి డిఎస్పి రాములు

**సూర్య కోరుట్ల ప్రతినిధి**



పోలీస్ అమరవీరుల సంస్మరణ లో భాగంగా జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు కోరుట్ల సర్కిల్ పోలీసుల ఆద్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ వారి సహకారంతో కోరుట్ల పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మెట్ పల్లి డిఎస్పి రాములు ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరంలో పోలీస్ అధికారులు,సిబ్బందితో పాటు స్థానిక యువత, వ్యాపార స్తులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి డిఎస్పి చేతుల మీదుగా పండ్లను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్పి రాములు మాట్లాడుతూ.. పోలీస్ అమరవీరులను స్మరిస్తూ రక్త దానం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన అందరికీ అభినందనలు తెలియజేశారు. శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణ త్యాగాలు చేసిన పోలీస్ అమరవీరులను స్మరించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ప్రతీ మూడు నెలలకు ఒకసారి ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం ద్వారా తాజా గా శరీరంలోకి కొత్త రక్తం ఉత్పత్తి అయ్యి ఆరోగ్యంగా ఉంటామని సూచిం చారు. కావున ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడడటానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ రక్తదాన శిబి రాలలో సుమారు 100 యూనిట్ల రక్తాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ వారికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు,ఎస్.ఐ లు చిరంజీవి,శ్రీధర్ రెడ్డి,జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సెక్రటరీ మంచాల కృష్ణ,కార్యనిర్వాహక కమిటీ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్ ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజాపూర్ గ్రామ ప్రజలు వదంతులు నమ్మొద్దు

### - గ్రామానికి అన్ని విధాలా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారం

### - రాజాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ రామగిరి మండలం రాజాపూర్ గ్రామాన్ని సింగరేణి సంస్థ సగం మాత్రమే తీసుకుం టుందని, మిగతా సగభాగాన్ని తీసుకోబోదని, దీనికి సంబంధించి సింగరేణి అధికారులు జిల్లా కలెక్టర్ రిక్విజేషన్ ఇచ్చా రని ప్రచారం నమ్మవద్దని గ్రామ కాంగ్రెస్ నాయకులు తెలిపారు. మంత్రి శ్ దుద్దిల్ల శ్రీధర్ బాబు రాజాపూర్ గ్రామానికి అన్ని విధాలా అండగా ఉంటా నని, ఎలాంటి షరతులు లేకుండా పూర్తి స్థాయి గ్రామాన్ని సింగరేణి సంస్థ తీసుకుంటుం దని తమకు మంత్రి నుంచి స్పష్టమైన సమాచారం అందిం దని కాంగ్రెస్ నాయకులు వెల్లడించారు. కొన్ని సాంకేతిక కారణాల వల్ల పూర్తి గ్రామానికి సంబంధించిన వివరాలు ప్రతిబింబించలేదని తెలిపారు. మొత్తం 444 ఎకరాల భూమి తో పాటు పూర్తి గ్రామాన్ని సింగరేణి సంస్థ స్వాధీనం చేసుకోబోతోందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ప్రతిపక్ష నాయకులు ప్రజల మధ్య లేని పోని అపోహలు సృష్టిస్తున్నారని, గ్రామ ప్రజలు అలాంటి వదంతులను నమ్మవద్దని సూచించారు. గత పాలకులు చేయలేని పనులను తాను చేసి చూపిస్తానని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టంగా హామీ ఇచ్చారని కాంగ్రెస్ నాయకులు గుర్తు చేశారు. రాజాపూర్ గ్రామ ప్రజలు అధైర్యపడకుండా, కాంగ్రెస్ పార్టీపై విశ్వాసం ఉంచాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పుల్లెల కొమురయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పుల్లెల సతీష్, కాశెట్టి తిరుపతి, కాల్వ శ్రీనివాస్, కలవేన శ్రీకాంత్, మాటేటి రవి, మాటేటి సాగర్, యండి. ఛోటేమియా, కన్నూరి వెంకటి, నామని కొమురయ్య, కన్నూరి పర్వతాలు, ఉమ్మనవేన కుమార్, కన్నూరి శశి, గడ్డం రోహిత్, మాటేటి రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

## దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శనను విజయవంతం చేయండి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ఆత్మగౌరవం కంటే తమకు ఏది ముఖ్యం కాదని, దళిత జాతి ఆత్మ గౌరవానికి ఆటంకం కలిగితే ఎంతటి పోరాటానికైనా సిద్ధ మని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, నాయకులు స్పష్టం చేశారు. ఆత్మగౌరవ విషయంలో రాజీపడటమంటే ప్రాణం లేని నిర్జీవంతో సమానమని అభిప్రాయపడ్డారు. శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంఎస్పీ, జిల్లా అధ్యక్షులు దుమల గంగారం మాదిగ ఎమ్మార్పీస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్ మాదిగ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయిపై జరిగిన దాడి దేశంలోని దళిత ప్రజలందరిపై జరిగిన దాడిగా చూస్తున్నామని, ఇది దేశ ప్రజాస్వామిక విలువలపై, రాజ్యాంగ స్ఫూర్తిపై దాడి జరిగినట్లేనని వీరు అన్నారు. జస్టిస్ గవాయిపై జరిగిన దాడిని నిరసిస్తూ నవంబర్ 1,న హైదరాబాద్ లో దళితుల ఆత్మగౌరవ మహా నిరసన ప్రదర్శనను విజయవంతం చేయాలని వారు పిలుపు నిచ్చారు. కోర్టులో విచారణ జరుగుతున్నప్పుడు చీఫ్ జస్టిస్ బి.ఆర్ గవాయి పై రాకేష్ కిషోర్ అనే అతను ఒక అడ్వకేట్ అయి ఉండి బూటును విసిరేశాడు. రాకేష్ కిషోర్ అడ్వకేట్ వృత్తిని రద్దు చేయాలని, కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ మాదిగ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపెల్లి లక్ష్మణ్ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు భువనగిరి కిషన్ మాదిగ, జిల్లా కార్యదర్శి సాంగేపు ముత్తు, ఉమెన్ రైట్స్ రాష్ట్ర నాయకులు నక్క గంగారం, జగిత్యాల నియోజకవర్గం ఇన్చార్జి బొల్లారపూ దివాకర్, మాదిగ, పట్టణ ప్రధాన కార్యదర్శి రాజేష్ పాల్గొన్నారు..

## సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సూర్య జమ్మికుంట**

జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ లో శుక్రవారం సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రమును ప్రారంభించారు ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాటన్ కార్పొరేషన్ ఆఫీసర్, కె. రాములు జమ్మికుంట మార్కెట్ ఛైర్ పర్సన్ పుల్లూరి స్వప్న పూజా కార్యక్రమాలు జరిపి సీసీఐ కొనుగోలు ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యమైన ఆరబెట్టిన విడిపత్తిని మార్కెట్కు తీసుకొని వచ్చి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలని సూచించారు ఈ కార్యక్రమంలో వరంగల్ రీజియన్ మార్కెటింగ్ అధికారి వి. పద్మావతి కరీంనగర్ జిల్లా మార్కెటింగ్ అధికారి %వీణ%. షాబోద్దీన్ జమ్మికుంట తహసీల్దార్ నల్ల వెంకట్ రెడ్డి ఎంపీడీఓ పద్మావతి సెంటర్ ఇంచార్జి పేరం చంద్రశేఖర్ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి పాలకవర్గం సభ్యులు కాటన్ మిల్లుల అధ్యక్షులు దొనకొండ మల్లారెడ్డి గారు, అర్తి దారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎరబెల్లి రాజేశ్వర్ రావు మార్కెట్ కార్యదర్శి ఆర్. మల్లేశం ద్వితీయ శ్రేణి కార్యదర్శి ఎన్. రాజా మార్కెట్ సిబ్బంది, రైతులు, గుమస్తాలు, కార్మికులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి గోవిజ్ఞాన పరీక్షలకు ఎంపికైన ప్రభుత్వ పాఠశాల విద్యార్థి

**సూర్య,రాయికల్**



గోసేవా విభాగం జగిత్యాల జిల్లా వారు నిర్వహించిన జిల్లా స్థాయి గో విజ్ఞాన పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పరీక్షలకు ఎంపికైనటువంటి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల రాయికల్ విద్యార్థి కొత్తపల్లి శ్రీరామ్ ను మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు అభినందించారు. ఈనెల 26వ తేదీన హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి పరీక్షలో పాల్గొని విజయం సాధించాలని పాఠశాల ఉపాధ్యాయులు పొన్నం రమేష్,రవీందర్,మల్లేశం, గంగ జమున, సత్యనారాయణ,అలీ రాజా,నాగరాజు ,తిరుమల, గంగాధర్,వనిత ,శివానందం,గంగాధర్ ,యాస్మిన్ ఫాతిమా,పద్మజ,శ్రీకాంత్,రాము లు ఆకాంక్షించారు.

## మొక్కజొన్న కొనుగోలును వేగవంతం చేయాలి.

### - బిజెపి కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు గోపాల్ రెడ్డి

**సూర్య - కథలాపూర్**



మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను అరకొరగా ఎర్పాటు చేసిన ఈ ప్రభుత్వం కొనుగోలును వేగవంతం చేయాలని బిజెపి కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు కోడిపల్లి గోపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 20 - 25 రోజుల క్రితమే రైతులు మొక్కజొన్న గింజలను విక్రయించడానికి సిద్ధంగా ఉన్నారని, ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం మొక్కజొన్న కేంద్రాలలో కొనుగోలు ప్రారంభించడానికి చాలా బాధాకరమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూ 2400/ ఉండగా దళారులు రూ 1900 - 2000 క్వింటాలు చొప్పున కొనుగోలు చేయడంతో రెట్కతులు నష్టపోతున్నారని వాపోయారు. కొనుగోలు కేంద్రాలను ఎక్కువగా ఎర్పాటు చేసి రైతులకు మద్దతు ధర కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## అడ్రియాల గనిలో సమస్యల పరిష్కారానికి కృషి

**సూర్య, సెంటినరీ కాలనీ**



అడ్రియాల గనిలో పనిచేసే కార్మికుల సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తామని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్ ) ఆర్జీ-3 ఉపా ధ్యక్షులు అరుకాల ప్రసాద్ అన్నారు. సెంటినరీ కాలనీ లోని యూనియన్ కార్యాలయంలో ఏఎల్ పి పిట్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్జీ-3 ఏరియా ఉపాధ్యక్షులు అరుకాల ప్రసాద్ హాజరై మాట్లాడారు. అడ్రియాల గనిలో పనిచేసే కార్మికుల సమస్యల పరిష్కారానికి యూనియన్ ఎల్లప్పుడు కృషి చేస్తోందన్నారు. సభ్యత్వం నమోదు పై చర్చించారు. ఈ కార్యక్రమంలో అడ్రియాల ఫిట్ సెక్రటరీ మినుగు సంతోష్, ఈముల సత్యనారాయణ, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ కందుల మహేష్, చాట్ల వెంకటేష్, షిఫ్ట్ ఇన్చార్జులు తిరుపతి, రాయన వేణి, రమేష్, అరుణ్, భీమని సంతోష్, వి.లక్ష్మణ్, ఆర్.సాగర్, ఏ.వెంకటేష్, కనుగంటి మహేష్ లు పాల్గొన్నారు.

## సోషల్ మీడీయాలో ఎమ్మేల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకుకోవాలి

**సూర్య రుద్రంగి**

సోషల్ మీడియాలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే పై అనుచిత వాఖ్యలు చేసిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రుద్రంగి మండల కేంద్రంలోని పోలిస్ స్టేషన్లో మండల కాంగ్రెస్ నాయకులు శుక్రవారం పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ పేస్ బుక్ లో రుద్రంగికి చెందిన వ్యక్తి సోషల్ మీడియాలో ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేయాడాన్ని తీవ్రంగాఖండి స్తున్నామన్నారు. వేంటనే ఆ వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూం జలపతి, గ్రామశాఖ అధ్యక్షుడు సామ మోహన్ రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, మాడిశెట్టి అభిలాష్, కోమిరె శంకర్, తర్రె లింగం, ఎర్రం రాజలింగం జక్కు వంశీ, గుడి అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రాచీన కళలను కాపాడుతున్న చిరుతల రామాయణం కళాకారులు

## - మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ - ఐదు రోజులపాటు శ్రీరామ పట్టాభిషేకం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

అంతరించిపోతున్న ప్రాచీన కలలను గ్రామాల్లో పలువురు కళకారులు తెరమీదకు తీసుకొచ్చి కాపాడుతున్నారని కాల్వ శ్రీరాంపూర్ బాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ అన్నారు. గురువారం రాత్రి కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని కిష్టంపేట్ గ్రామంలో గత రెండు రోజులుగా కొనసాగుతున్న చిరుతల రామాయణం ను సారయ్య గౌడ్ సందర్శించి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనిమాలు, రీవీలు, సెల్ ఫోన్లు, లేని సమయాలలో ప్రాచీన కాలంలో పలువురు కళాకారులు అన్ని గ్రామాలలో విరుతల రామాయణం వేసేవారనీ. అప్పట్లో రాత్రివేళ స్టేజ్





వేసుకొని శ్రీరాముడు-సీత, లక్ష్మణుడు, అంజనేయునీ పాత్ర లతోపాటు రామాయణం మొత్తం పది నుంచి పరిహేను రోజులు వివిధ వేషధారణలతో కళాకారులు ఆకట్టుకునేవారన్నారు కాలక్రమేనా ప్రాచీన కలలు అంతరించిపోవడం టీవీలు, సెల్ ఫోన్లు రావడంతో వీటి ఆదరణ పూర్తిగా తగ్గిపోయిందనీ ఈ క్రమంలో కొందరు కళాకారులు ఓ గ్రూపుగా ఏర్పడి అంతరించిపోతున్న కళలను బయటకు తేవాలని ఉద్దేశంతో, పలు గ్రామాల్లో చిరుతల రామాయణం ప్రదర్శిస్తురన్నారు. ఈ క్రమంలో కాల్వ శ్రీరాంపూర్ మండలం కిష్టంపేట్ గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి భక్త కళామండలి ఆధ్వర్యంలో శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం నిర్వహిస్తుండడం అభినందనీయమన్నారు శ్రీరాముని జీవితం యావత్ ప్రపంచానికి ఆదర్శమన్నారు. ఆయన తండ్రి మాటను జవదాటని పుత్రుడిగా, ఒకే భానుము, ఒకే భార్య, ఒకే మాట నినాదం, అన్నగా, రాజ్య పాలనలో ఆయన నడవడి మనకందరికీ ఆదర్శమన్నారు. రామ నామమే ఒక అమృతం లాంటిదని, లోక కళ్యాణం కోసం అవతారమెత్తిన ఆ విష్ణు పరమాత్ముడైన శ్రీ రాముని జీవిత చరిత్రను మనకందరికీ వినిపించడానికి కురిచి చేస్తున్న కళాకారులు అందరికీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. సారయ్య గౌడ్ తో పాటు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గాజన వేన సదయ్య లను కళాకారులు శాలువాలతో సత్కరించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గాజన వేన సదయ్య, నాయకులు గాజుల మోహన్, కడెం మహేష్, గీస రాజు, బేతి రాజు, మహేందర్, సాయి కిరణ్, సంతోష్ ,మల్లేష్ ,నవీన్,స్థానిక కాంగ్రెస్ నాయకులు, చిరుతల రామాయణ కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయులు సామాజిక సేవకులు

## -రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఈర్ల సమ్మయ్య

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



పాత్రికేయులు సామాజిక సేవకులని,పాత్రికేయ వృత్తి కత్తి మీద సాములాంటిదని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య అన్నారు.శుక్రవారం ఆయన ప్రముఖ సీనియర్ పాత్రికేయులు రావి కోటేశ్వరలింగం శ్రీరాంపూర్,జిలుకర రమేష్ మొట్లపల్లి ల ఇండ్లకు వెళ్లి వారిని పరామర్శించారు.వారి ఆరోగ్య పరిస్థితిని,బాగోగులను అడిగి తెలుసుకున్నారు.రావి కోటేశ్వరలింగం ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురయ్యారు.గత నాలుగు నెలలుగా వైద్యుల సూచన మేరకు ఇంటి వద్దనే ఉంటూ చికిత్స పొందుతున్నారు.బెడ్ రెస్ట్ తీసుకుంటున్నారు.అనారోగ్యం కారణంగా అతడు బయటికి వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది.ఈ నేపథ్యంలో ఈర్ల సమ్మయ్య కోటేశ్వరలింగం ఇంటికి వెళ్లి అతన్ని పరామర్శించారు. యోగక్షేమాలు, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.అలాగే మరో ప్రముఖ సీనియర్ పాత్రికేయుడు జిలుకర రమేష్ మొట్లపల్లి ను పరామర్శించారు.అతని ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.రమేష్ కాలికి తీవ్ర గాయమై, ఇటీవల ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో సర్జరీ చేసుకున్న విషయం పాఠకులకు విధితమే.అతడు రెండు రోజుల క్రితం ఆస్పత్రి నుంచి డిశ్చార్జయి మొట్లపెల్లిలోని తన ఇంటికి వచ్చాడు.విషయం తెలుసుకున్న ఈర్ల సమ్మయ్య శుక్రవారం మొట్లపల్లిలోని అతని నివాసాన్ని సందర్శించి, పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.పాత్రికేయులు రావి కోటేశ్వరలింగం,జిలుకర రమేష్ లు త్వరగా కోలుకోవాలని ఈర్ల సమ్మయ్య ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ పాత్రికేయ వృత్తి ఎంతో గొప్పదని,సమాజంలో మార్పు తీసుకురావడానికి రాత్రింబగళ్లు వారు ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు.ఆయన వెంట ప్రముఖ కళాకారుడు పాల శంకర్ ఉన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శ

**సూర్య ఎండపల్లి**



వెల్గటూర్ మండలంలోని రాంనూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పిడారి భూమయ్య కుమారుడు శ్రీకాంత్ ఇటీవల మరణించగా, వారి కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి శ్రీకాంత్ కుటుంబాన్ని పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న మంత్రి, ఐదుగురు జీఎంలు,ఇతర అధికారులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 ఉద్యోగి, సీనియర్ ఐ.ఎన్.టీ.యు.సీ నాయకులు జక్కుల దామోదర్ రావు కుమారుడు అభినయ్-సంధ్య వివాహం శుక్రవారం రంగాపూర్ ఆర్ కె గార్డెన్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయర మణారావు, సింగరేణి జీఎంలు నరేంద్ర సుధాకర్ రావు(ఆర్జీ-3), కొలిపాక నాగేశ్వరరావు(ఏ.పీ.ఏ), సుంకర మధుసూదన్ రావు(సేఫ్టీ), దేభ్డులాల్ బైద్య (నైని), కాంరెడ్డి శ్రీనివాసరెడ్డి(రెస్క్యూ), మంచిర్యాల,పెద్దపల్లి ఏసీపీలు రత్నపురం ప్రకాష్, గజ్జి కృష్ణ, తహసీల్దార్ బీ.దత్తు ప్రసాద్ రావు, డీజీఎంలు,అధికారులు జంగేటి రాజశేఖర్,బండి సత్యనారాయణ, ఎం.రామ్మోహన్, ఉదయ్ భాస్కర్, కాశీ విశ్వేశ్వర రావు, గంటా.రాజేందర్ రెడ్డి,బి.సుదర్శనం, ఎండీ.శబ్బీరుద్దీన్, వడ్లకొండ సునీల్, సి.ఐ గాండ్ల వెంకటేశ్వర్లు, ఎస్.ఐ జార్తి నరేష్, మాజీ సర్పంచ్ పల్లె.ప్రతిమ పీవీరావు, మాజీ కార్పొరేటర్ తాటి.ప్రభావతి, కొప్పుల రవీందర్ రావు-అనిత, జక్కుల మనోహర్ రావు, జక్కుల కిషన్ రావు, జక్కుల శ్రీనివాసరావు, రౌతు రమేష్, దేవ శ్రీనివాస్, తన్నీరు ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు కార్మికులు ఉచిత వైద్యం ను సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**




సింగరేణి సంస్థ ఆర్జీ-2 డివిజన్ ఓసీపీ-3 ప్రాజెక్ట్ లోని వి-9 సుషీ-ప్రణవ్ ఓబీ ఆఫ్ లోడింగ్ క్యాంపులో పనిచేసే కాంట్రాక్టు కార్మికులకు నిర్వహించే ఉచిత వైద్య శిబిరం ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్వోటు జిఎం ఏం.రాముడు అన్నారు. ఒక్క రోజు ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్వోటు జిఎం ఏం.రాముడు మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాన్ని ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే ఏరియా అధికార ప్రతినిధి & డిజిఎం (పర్సనల్)అరవింద్ రావు ఉత్తరాది ఉద్యోగులని ఉద్దేశించి హిందీ లో ప్రసంగిస్తూ కాంట్రాక్టు కార్మికులు ఈ ఉచిత వైద్య శిబిరం లో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ నాయకులు జిగురు రవీందర్, ఏరియా రక్షణాధికారి సంతోష్, ఓసీపీ-3 ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉదయ్ హరిజన్, మెడికల్ సూపరింటెండెంట్ మహిపాల్, డాక్టర్ రామలక్ష్మి, ఓసీపీ-3 సేఫ్టీ ఆఫీసర్ లక్ష్మణ్ రావు, ఫేస్-2 ఇంచార్జి దండు రాములు, ఓసీపీ-3 సంక్షేమాధికారి అజీజ్, వి-9 సుషీ మేనేజర్ హరిక్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి క్రీడాకారులు కోల్ ఇండియా స్థాయిలో రాణించాలి

## -క్వాలిటీ డీజీఎం బి.వి.సత్యనారాయణ

**సూర్య సెంటినరీ కాలనీ**



కోల్ ఇండియా స్థాయిలో పోటీలలో రాణించాలని రామగుండం-3 ఏరియా క్వాలిటీ విభాగాధిపతి బి.వి. సత్య నారా యణ అన్నారు. రామగుం డం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వర్క్ పీపుల్ స్పోర్ట్స్ %డ% గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు ఆర్జీ-3, ఎ.పి.ఎ, భూపాలపల్లి ఏరియాల కళాకారుల మధ్య రీజినల్ స్థాయి సాంస్కృతిక (కల్చరల్) పోటీలను నిర్వహించారు. ఇట్టి పోటీలను రామగుండం-3 ఏరియా క్వాలిటీ విభాగాధిపతి బి.వి.సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కోసం ప్రతి సంవత్సరం వివిధ కళలకు సంబంధించిన పోటీలను నిర్వహిస్తుందన్నారు. కావున నిత్యం ఉద్యోగులు సాధన చేస్తూ, నైపుణ్యం సాధిస్తూ ముందుకెళ్లాలన్నారు. అంతేకాకుండా కంపెనీ స్థాయి, కోల్ ఇండియా స్థాయిలలో నిర్వహించు పోటీలలో నైపుణ్యాన్ని ప్రదర్శించి మన రీజియన్ పేరు నిలబెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.వి.రావు, కోట రవీందర్ రెడ్డి, డివైపిఎం వి.సునీల్ ప్రసాద్, గౌరవ కార్యదర్శి సాయి స్వరూప్, స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్సా శ్రీనివాస్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ జవ్వాజి అంజయ్య, ఇతర నిర్వాహకులు, కళాకారులు పాల్గొన్నారు.

# భర్త తర్వాత భార్య నేత్రదానం

## - చూపుని సజీవం చేసిన ఆదర్శ జంట

**సూర్య, సెంటినరీ కాలనీ**




రామగిరి మండలం కల వచర్ల గ్రామానికి చెందిన కేశెట్టి రాజేశ్వరి ఈ లోకాన్ని విడిచిపెట్టినా ఆమె చూపు మాత్రం సజీవంగానే ఉంది. సేవా భావం కలిగిన కుటుంబ సభ్యులు ఆమె నేత్రాలను దానం చేసి, ఇంకొకరికి వెలుగు ఇచ్చారు. ఇది మొదటిసారి కాదు గతంలో రాజేశ్వరి భర్త వెంకటరమణయ్య మరణించినప్పుడు కూడా ఆయన నేత్రదానం చేయడం జరిగింది. కుటుంబ సభ్యులు ఆ దంపతుల మరణానంతరం తీసుకున్న గొప్ప నిర్ణయం నలుగురికి చూపు పంచి మహనీయులుగా నిలిచారు. ఇలాంటి దంపతులు చూసినపుడు ప్రేమ, దయ, సేవ అనే మాటలకు నిజమైన అర్థం తెలుస్తుంది. లయన్స్ క్లబ్ డైరెక్టర్ గంట వెంకటరమణారెడ్డి వెంటనే జాతీయ కార్యదర్శి లింగమూర్తి ని సంప్రదించగా టెక్నీషియన్ ప్రదీప్ పంపించి నేత్రాలను సేకరించి హైదరాబాద్ లోని ఎల్.వి. ప్రసాద్ కంటి హాస్పిటల్కి పంపించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మనిషి జీవితం తాత్కాలికం, కానీ మన మంచి పనులు చిరస్థాయిగా నిలుస్తాయి. కేశెట్టి రాజేశ్వరి కుటుంబం చూపిన ఈ ప్రేమ, సేవాభావం అందరికీ స్ఫూర్తి కలిగించిందని కొనియాడారు అలాగే ఇలాంటి గొప్ప నిర్ణయం తీసుకున్న కుటుంబ సభ్యులు కుమారులు సత్యనారాయణ, నాగరాజు కుమార్తెలు అరుణ, స్వరూప, స్వప్న, బంధువులకు లయన్స్ క్లబ్ , సదాశయ ఫౌండేషన్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మేకల మారుతి యాదవ్, డైరెక్టర్ సానా రామకృష్ణారెడ్డి, మాజీ జడ్పీటీసీ, క్లబ్ డైరెక్టర్ గంట వెంకటరమణారెడ్డి, సదాశయ ఫౌండేషన్ కార్యదర్శి నూక రమేష్ , బంధువులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నేడు ఇల్లంతకుంట కు ఎమ్మెల్యే 'కవ్వంపల్లి'రాక.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం.

**సూర్య. ఇల్లంతకుంట.**

నేడు(శనివారం)మండల కేంద్రమైన ఇల్లంతకుంట కు మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ రానున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోమటిరెడ్డి బాస్కర్ రెడ్డి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ లో ఆవరణలో ఏర్పాటు చేసిన మొక్క జొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి హాజరువుతున్నట్లు, మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్, వైస్ ఛైర్ పర్సన్, డైరెక్టర్లు, మాజీ సర్పంచులు,ఎంపిటిసి సభ్యులు,మాజీ ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు,జిల్లా,మండల,గ్రామ నాయకులు, మహిళ నాయకులు ,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు విధిగా హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

**సూర్య జగిత్యాల**

జగిత్యాల రూరల్ మండలం తక్కల పల్లి గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 12 లక్షల 60 వేలతో అభివృద్ధి పనులకు భూమి పూజ చేసి, గుల్లపేట గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 22 లక్షల 20 వేలతో సీసీ రోడ్లు డ్రైనేజీ అభివృద్ధి పనులకు భూమి పూజ చేసి,అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్. ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల తక్కల పల్లి రోడ్డు లో అతిపెద్ద సమస్య అనంతారం బ్రిడ్జి నిర్మాణం విషయంలో నిధుల మంజూరుకు కృషి చేస్తానని,కేంద్ర ప్రభుత్వం ఎంపీ దృష్టికి విషయాన్ని తీసుకెళ్లడం జరిగిందన్నారు.జగిత్యాల తిప్పన్న పెట్ నాలుగు వరసల రహదారి మంజూరు చేయటం జరిగింది.తెలంగాణ



రాష్ట్రంలో నూతన రేషన్ కార్డులు మంజూరు, మహిళలకు ఉచిత బస్సు, సన్న బియ్యం, ఫ్రీ కరెంట్,రైతు భరోసా,రైతు రుణ మాఫీ,ఇందిరా మహిళా శక్తి పథకం ఇలా అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు. తక్కల పల్లి నూతన బస్టాప్ నిర్మాణం విషయం దృష్టికి వచ్చిందని పరిష్కారాని కి చొరవ చూపుతా అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కి మౌలిక సదుపాయాలు కల్పన కోసం అనునిత్యం కృషి చేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వరం ధన్,మాజీ జడ్పీటీసీ ఎల్లారెడ్డి, పాక్స్ చైర్మన్ సందీప్ రావు,నాయకులు బాల ముకుందం, నక్కల రవీందర్ రెడ్డి, గడ్డం నారా యణ రెడ్డి, ఎంపిఓ రవి బాబు, ఎ ఈ రాజ మల్లయ్య, పొలేస్తేశ్వర స్వామి ఆలయ మాజీ చైర్మెన్ కొండల్ రావు, దమ్మ సురేందర్ రెడ్డి, దమ్మ రాజీ రెడ్డి, జక్కుల తిరుపతి, గంగారెడ్డి, జైపాల్ రెడ్డి, లచ్చన్న, నరేష్, నారాయణ, కృష్ణ, ములసపు మహేష్, అంజన్న, సురేష్, మల్లయ్య, పరశు రామ్ గౌడ్, మహేష్, రాజయ్య,మొగిలి,మండల, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేయడం హర్షనీయం

**సూర్య ఎండపల్లి**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేయడం హర్షనీయమని ఎండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఉమ్మడి వెల్గటూర్ మండల పరిషత్ మాజీ వైస్ ఎంపిపి మామిడిపల్లి విజయ ప్రసాద్ పేర్కొన్నారు ఆ శాఖ మంత్రి సీతక్క, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలు సంతకం చేసి, కేబినెట్ లో ఆమోదింపజేసి ఆర్డినెన్స్ బిల్లును గవర్నర్ జిష్ణుదేవ్ వద్దకు పంపించడం శుభపరిణామమని అన్నారు. గవర్నర్ ఈ బిల్లును ఆమోదిస్తే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లలకు మించి ఉన్న బడుగు, బలహీన వర్గాల అభ్యర్థులు పోటీ చేసేందుకు వీలుంటుందని వ్యాఖ్యానించారు. 1994లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వం కుటుంబ నియంత్రణ పై అవగాహన కల్పించేందుకు స్థానిక ఎన్నికల్లో ఇద్దరు పిల్ల నిబంధనలను అమల్లోకి తెచ్చిందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక 2018లో పంచాయతీరాజ్ చట్టం సవరణలో ఇద్దరు పిల్లల నిబంధనను కెసిఆర్ ప్రభుత్వం పరిగణలోకి తీసుకోకపోవడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ సర్కార్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నిబంధనను ఎత్తివేసే యోచన చేయడం అభినందనీయమని, ఈ సందర్భంగా కాంగ్రెస్ సర్కార్ కు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మామిడిపల్లి విజయ ప్రసాద్ ధన్యవాదాలు తెలిపారు.

## పాము కాటుతో వ్యక్తి మృతి

**సూర్య తిమ్మాపూర్**

తిమ్మాపూర్ మండలంలోని ఇందిరానగర్ గ్రామానికి చెందిన దమ్మని శంకరయ్య (39) అనే వ్యక్తి విషపు పాము కాటుకు గురై మృతిచెందాడు. బుధవారం రాత్రి ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో పాము ఎడమ కాలి తొడభాగంలో కాటు వేయడంతో తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. కుటుంబ సభ్యులు వెంటనే కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ శంకరయ్య మృతి చెందాడు.శంకరయ్య ప్రియా మిల్క్ డెయిరీలో గత 12 సంవత్సరాలుగా కార్మికుడిగా పనిచేస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జీతాలు ఇప్పించండి సార్

**- ఎంపీడీవోకు ఫీల్డ్ అసిస్టెంట్ల వినతిపత్రం**

**సూర్యకోనరావుపేట**

ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లకు మూడు నెలలుగా జీతాలు లేవని, తమకి వెంటనే జీతాలను ఇప్పించాలని ఎంపీడీవో కు వినతి పత్రం అందజేశారు. కోనరావుపేట సంఘం ప్రెసిడెంట్ ల సంఘం ప్రెసిడెంట్ తాళ్లపల్లి శ్రీనివాస్ మాట్లాడు తూ... గత మూడు నెలలుగా జీతాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నా మని, జిల్లా ఉన్నతాధికారులకు విన్నవించి తమకు వేతనాలు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శంకర్ రెడ్డి, ఏపీఓ శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం కోశాధికారి తాడు తిరుపతి, వైస్ ప్రెసిడెంట్ సరిత,జిల్లా కార్యవర్గ సభ్యుడు తాళ్ళపల్లి శశికాంత్,సహాయ కార్యదర్శి నరేష్ , ఫీల్డ్ అసిస్టెంట్ల తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**- ఏఎంసీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య**

**సూర్య కోనరావుపేట**



రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే పంటను విక్రయించి ప్రభుత్వం కల్పించే మద్దతు ధర పొందాలని వ్యవసాయమార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్లయ్య సూచించారు. శుక్రవారం మండలంలోనిసుద్దాల గ్రామంలో కొల నూర్ సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారులను నమ్మి మోసపోవద్దని, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలన్నారు. ప్రభుత్వం కల్పించే మద్దతు ధర ఏగ్రేడ్ రూ. 2389లు, సాధారణ రకానికి రూ.2369లు కల్పిస్తుందన్నారు. సన్నరకం ధాన్యంకు క్వింటాలు రూ.500లు అదనంగా బోనస్ అందిస్తామ న్నారు. 17 శాతం తేమ ఉండేలా చూసుకోని కేంద్రానికి ధాన్యం తరలిం చారు. ఈ కార్యక్రవ ంలో మార్కెట్ కమిటీవైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, డైరెక్టర్ నాయిని ప్రభాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు చేపూరి గంగా ధర్, నీరంజన్ రావు, నర్సయ్య, శోభన్, సత్యం, బాపురెడ్డి, బాలరాజు, నీరటి సంజీవ్. బుర్ర రమేష్, ఉప్పుల అంజయ్య, వంగాళ శ్రీనివాస్, సుంక రి రెడ్డి, బొద్దు రమేష్, ఎరవెల్లి విజయ్, నీరటి సురేష్, దొబ్బల దేవయ్య, గంగయ్య, సీఈవో రాజేశం, సిబ్బంది పాల్గొన్నారు.

## కల్వకుంట్ల కవిత సమక్షంలో జాగృతిలోకి చంటి శ్రీనివాస్

**సూర్య రామడుగు**



తెలంగాణ అంబేద్కర్ సంఘం కరీంనగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చంటి శ్రీనివాస్ గురువారం హైదరాబాద్ లో తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షులు కల్వకుంట్ల కవిత సమక్షం లోచేరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆయనకు జాగృతి కండువా కప్పి ఆహ్వానం పలికారు.తెలంగాణ ఉద్యమంతో పుట్టుకొచ్చిన జాగృతి సంస్థ సామాజిక, సాంస్కృతిక రంగాల్లో చేపట్టే కార్యక్రమాలు తనను ఆకట్టుకున్నాయని చంటి శ్రీనివాస్ ఈ సందర్భంగా తెలిపారు. సమాజంలోని వెనుకబడిన వర్గాల అభివృద్ధి, యువతలో స్ఫూర్తి, విద్యా ప్రోత్సాహం కోసం జాగృతి చేస్తున్న సేవలకు తాను తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ సందర్భంగాకవిత మాట్లాడుతూ జాగృతి లోకి వచ్చిన ప్రతి కార్యకర్త తెలంగాణ ఆత్మగౌరవ చరిత్రలో కొత్త అధ్యాయం రాస్తారని, చంటి శ్రీనివాస్ చేరికతో జాగృతికి మరింత బలం చేకూరిందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో జాగృతి నాయకులు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

**- సిడిపివో ఉమారాణి**

**సూర్య. ఇల్లంతకుంట.**



ప్రతి విద్యార్థి మొక్కలు నాటి పర్యావరణ కాపాడాలి అని రాజన్న సిరిసిల్ల జిల్లా సిడిపివో ఉమారాణి అన్నారు. శుక్రవారం మండలం లోని కందికట్కూరు లోని రైలు బడి పాఠశాల,అంగన్వాడి కేంద్రాలను జిల్లా చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ (సిడిపిఓ) ఉమారాణి (ఏక్ పేడ్ మాకే నామ్) కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో మొక్కలను నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిడిపిఓ ఉమారాణి మాట్లాడుతూ ప్రతి అంగన్వాడి పాఠశాలల్లో విద్యార్థులు తల్లిదండ్రుల చేత మొక్కలు నాటించి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బద్దం రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయులు అనువోజు రాజు, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్ లక్ష్మీ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అనుమతి పేరుతో అక్రమంగా మరో వైపు ఇసుక తరలింపు

**- రెండు ట్రాక్టర్లు సీజ్,యజమాని, డ్రైవర్ పై కేసు నమోదు.**

**- ఎస్సై సిరిసిల్ల అశోక్**

**సూర్య. ఇల్లంతకుంట.**



అనుమతి పేరుతో మరో వైపు అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని, డ్రైవర్, ట్రాక్టర్ యాజమానుల పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలిపారు. శుక్రవారం దాచారం గ్రామంలో ఇల్లంతకుంట పోలీస్, టాస్క్ ఫోర్స్ సంయుక్త దాడిలో రెండు ట్రాక్టర్లు మండలంలోని ఆరేపల్లి గ్రామానికి తహసీల్దార్ ద్వారా ఇసుకకు అనుమతి పొంది ఆ ట్రాక్టర్లు అనుమతి పొందిన గ్రామానికి కాకుండా దాచారం గ్రామానికి తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ లను పోలీసులు పట్టుకొని పరిశీలించగా, ఒకవైపు అనుమతి తీసుకొని మరోవైపు ఇసుకను తరలించిన రెండు ట్రాక్టర్ల ను సీజ్ చేసి రెండు ట్రాక్టర్ల డ్రైవరు లు, యజమాని అయిన రహీంఖాన్ పేట కు చెందిన బిల్లవేణి శేఖర్, రుద్ర రాజశేఖర్,తిప్పాపూర్ గ్రామానికి చెందిన బెజ్జంకి శ్రీహరి ల పైన కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**- దళారులను నమ్మవద్దని అధికారుల సూచన**

**3సూర్య, వీణవంక**



వీణవంక మండలంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం తహశీల్దార్ అనుపమ రావు, ఎంపిడివో శ్రీధర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా కనపర్తి, బ్రాహ్మణపల్లి, ఇప్పలపల్లి గ్రామాల్లోని కేంద్రాలను రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోకుండా, ప్రభుత్వం కల్పించిన ఈ కేంద్రాల ద్వారానే తమ ధాన్యాన్ని అమ్మి మద్దతు ధర పొందాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధరను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ఈఆర్పి డిఆర్డిప (ఐకెపి) ఏపిఎం సుధాకర్, ఎంఎస్‌సిసి పద్మ, సిసిలు ఆనంద్, తిరుపతి, శ్యామ్, అన్ని గ్రామాల అధ్యక్షురాలు, కొనుగోలు కమిటి సభ్యులు, గ్రామ వాలంటీర్లు (విఓఏలు), సెంటర్ ఇంచార్జీలు, రైతులు, హమాలీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.